RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ ఆయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 300 పేజీలు - 08 సోమవారం 22 సెప్టెంబర్ 2025

## బిఆర్ఎస్ కూలిపోయే కాళేశ్వరం కట్టింది: ఉత్తమ్



**తొలి అక్షరం/సూర్యాపేట:సెప్టెంబర్ 21:** ఆల్మట్టి డ్యామ్‌పై ఢిల్లీకి వెళ్లి వాదనలు వినిపిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లో ఆయన పర్యటించారు. పాలకవీడు మండలంలో జవహర్ జాన్‌పహాడ్ ఎత్తిపోతల వథకం పనులను పరిశీలించారు. ఉత్తమ్ మాట్లాడుతూ.. ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంపునకు రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకమని అన్నారు. భారత రాష్ట్ర సమితి పాలనలో కూలిపోయే కాళేశ్వరం కట్టారని పేర్కొన్నారు. దీనిపై విచారణ జరుగుతోందని.. అది పూర్తయ్యాక చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. కృష్ణా నదీ జలా ల్లో తెలంగాణ వాటా సాధించి తీరుతామని స్పష్టం చేశారు.

## జిఎస్టితో 'వన్ నేషన్-వన్ ట్యాక్స్' కల సాకారం: మోడీ



**తొలి అక్షరం/న్యూఢిల్లీ: సెప్టెంబర్ 21:** సోమవారం నుంచి కొత్త జిఎస్‌టి శ్లాబ్ రేట్లు అందుబాటులోకి రానున్న వేళ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జాతినుద్దేశించి ప్రసంగించారు. తన ప్రసంగంలో ఆయన మొదటిగా దేశ ప్రజలకు దేవీ నవరాత్రుల శుభాకాంక్షలు తెలియజేశారు. "రేపటి నుంచి కొత్త చరిత్ర ప్రారంభం అవుతుంది. రేపటి నుంచి జిఎస్టి ఉత్సవ్ ప్రారంభం అవుతుంది. జిఎస్టి మార్పులతో పేదలు, మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు జరిగింది. దేశమంతా సంతోషపడే జిఎస్టి సంస్కరణలు అమల్లోకి వస్తున్నాయి. జిఎస్టి 2.0 సంస్కరణలు భారత వృద్ధిరేటుకు మరింత ఊతమిస్తాయి. కొత్త జిఎస్టి వల్ల ఉత్పత్తిదారులకు, వినియోదారులకు ఇద్దరికీ ప్రయోజనమే. జిఎస్టి సంస్కరణలు ఆత్మ నిర్భర్ భారత్‌కు ఊతమిస్తాయి. జిఎస్టి సంస్కరణలతో పెట్టుబడుల ప్రవాహం పెరుగుతుంది" అని మోడీ అన్నారు.గతంలో దేశంలో రకరకాల పేర్లతో ఎన్నో పన్నులు ఉండేవని ప్రధాని మోడీ అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని రకాల పన్నులను రద్దు చేసి జిఎస్టిని తీసుకువచ్చామని పేర్కొన్నారు. "జిఎస్టి సంస్కరణలతో ప్రజల పొదుపు పెరుగుతుంది. ప్రజలను గందరగోళం నుంచి జిఎస్టి బయటపడేసింది. పన్నుల సంస్కరణలతో వృద్ధిరేటు స్థిరంగా కొనసాగుతోంది. జిఎస్టితో మిగతా2లో...

## ఏడు యుద్ధాలు ఆపా.. 'నోబెల్' నాకే ఇవ్వాలి?: ట్రంప్

**భారత్-పాక్ ఘర్షణ ఆపింది నేనే మరోసారి ట్రంప్ వ్యాఖ్య**

**రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపితే ఖచ్చితంగా నోబెల్ బహుమతి వస్తుందని ఆశాభావం**



**తొలి అక్షరం/వాషింగ్టన్: సెప్టెంబర్ 21:** భారతదేశం- పాకిస్తాన్ మధ్య యుద్ధాన్ని తానే నివారించినట్లు అమెరికా ప్రెసిడెంట్ డోనాల్డ్ ట్రంప్ పునరుద్ఘాటించారు. వాణిజ్యం ద్వారా ఆవివాదాన్ని పరిష్కరించానన్నారు. ఈ ఏడాది ఏడు యుద్ధాలను నివారించిన తనకు నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాలని ఆయన స్పష్టం చేశారు. శనివారం అమెరికన్ కార్నర్ స్టోన్ ఇనిస్టిట్యూట్ వ్యవస్థాపకుల విందు సందర్భంగా ట్రంప్ ప్రసంగించారు. తాము శాంతి ఒప్పందాలను రూపొందించి, యుద్ధాలను నివారించామని, అలాగే, భారతదేశం- పాకిస్తాన్, థాయిలాండ్- కంబోడియా మధ్య యుద్ధాలను ఆపివేశామని ట్రంప్ అన్నారు.భారతదేశం- పాకిస్తాన్ మధ్య యుద్ధాన్ని వాణిజ్యం ద్వారా తాను ఆపిన విషయాన్ని వివరించారు. రెండు దేశాల నాయకులపట్ల మిగతా2లో...

## రాష్ట్రం అంతా సౌభాగ్యంగా ఉండాలి

**ఈ తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగ తో సుఖశాంతులు పెంపొందాలి**

**మహిళలు సంపదతో ఆర్థికంగా ఎదగాలి**

**హనుమకొండ వేయి స్తంభాల దేవాలయం వద్ద రాష్ట్ర స్థాయి బతుకమ్మ పండుగ ప్రారంభోత్సవం లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

**ప్రారంభోత్సవ వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తో పాటు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, దనసరి అనసూయ సీతక్క, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యేలు, ఇతర ప్రముఖులు**



2లో



## చిట్టి తల్లీ నిశ్చింతగా చదువుకో..

**కెజిబివిలో సీటు ఇప్పించే బాధ్యత నాది: లోకేష్**

**తొలి అక్షరం/అమరావతి: సెప్టెంబర్ 21:** కెజిబివిలో సీటు రాలేదని పత్తి పొలాల్లో కూలీగా వెళుతున్న జెస్సీ కథనం తనని కదిలించిందని మంత్రి నారా లోకేష్ తెలిపారు. చదువుకోవాలనే జెస్సీ ఆశను వెలుగులోకి తీసుకొచ్చిన మీడియాకు అభినందనలు తెలిపారు. నారా లోకేష్ తన సోషల్ మీడియా ఖాతాలో స్పందించారు. విద్యాశాఖ అధికారులతో మాట్లాడానని, చిట్టి తల్లీ! కెజిబివిలో సీటు వస్తుందని స్పష్టం చేశారు. నిశ్చింతగా చదువుకో! పరిస్థితులు ఏమైనా కానీ పుస్తకాలు, పెన్ను పట్టాల్సిన చేతులు పత్తి చేలో మగ్గిపోవడం బాధాకరమన్నారు. తల్లిదండ్రులు పిల్లలను బడికి మిగతా2లో...

## అమర వీరుల కుటుంబాలకు 25 వేల పెన్షన్ ఇవ్వాలి

**అమర వీరుల కుటుంబాలకు 25 వేల పెన్షన్ ఇవ్వాలి**

**ఉద్యమకారులకు గుర్తింపునివ్వాలి**

**తెలంగాణ బతుకు పోరాటమే' బతుకమ్మ'**

**తెలంగాణ జనసమితి అధ్యక్షుడు ప్రొ. కోదండరాం**

**తెలంగాణ అమరులను స్మరించుకుంటూ పెద్దలకు బియ్యం**



2లో

## డివైడర్‌ను ఢీకొట్టిన కారు...

**ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి**



**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 21:** బాపట్ల జిల్లా మార్టూరు మండలం కోలలపూడి వద్ద ఆదివారం తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృత్యువాత పడ్డారు. తిరుపతి నుంచి పిఠాపురానికి వెళుతున్న కారు అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొనడంతో ఈ ప్రమాదం సంభవించింది. అతివేగం, కుక్క అడ్డురావడమే ప్రమాదానికి కారణమని తెలుస్తోంది. ప్రమాదం జరిగిన వెంటనే హైవే పెట్రోలింగ్ సిబ్బం ది సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ముమ్మరం చేశారు. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందగా, మరో ఇద్దరు తీవ్ర గాయాలతో బయట పడ్డారు. క్షతగాత్రులను మిగతా2లో...

## రాష్ట్రంలో మూడు రోజుల పాటు వర్షాలు



2లో

## గాజాపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు... - 34 మంది మృతి



2లో



## ఆ విషయంలో చిన్నపిల్లాడిలా జగన్ మారాం చేస్తున్నారు: హోంమంత్రి

**తొలి అక్షరం/అమరావతి: సెప్టెంబర్ 21:** మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి ప్రజలే ప్రతిపక్ష హోదా ఇవ్వలేదని హోంమంత్రి వంగలపూడి అనిత విమర్శించారు. ప్రతిపక్ష హోదా స్పీకర్ ఇచ్చేది కాదు అని ప్రతిపక్ష హోదా ప్రజలు ఇవ్వాలన్నారు. పులివెందుల ఎమ్మెల్యేగా అసెంబ్లీకి రావాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీకి వెళ్లే అవకాశం జగన్ ఎమ్మెల్యేలకు ఇవ్వకపోవడం దురదృష్టకరమని మిగతా2లో...

## వరద బాధితులకు సాయం అందించడంలో ప్రభుత్వం విఫలం: హరీష్ రావు



**తొలి అక్షరం/హైదరాబాద్: సెప్టెంబర్ 21:** వరద బాధితులకు సాయం అందించడంలో రేవంత్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి హరీష్ రావు విమర్శలు గుప్పించారు. రాంగోపాల్ పేట్‌లోని వరద ప్రాంతాల్లో హరీష్ రావు పర్యటించారు. మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో వరదముంపుకు గురైన 1500 కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా హరీష్ మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరి ఆయన హోదాను తగ్గించే విధంగా ఉందని, వరద బాధితులకు ఆర్థిక సాయం, నిత్యావసర సరుకులను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. నాలాల పూడిక తీత పనులు మిగతా2లో...

## జిఎస్టితో 'వన్ నేషన్-వన్ ట్యాక్స్' కల సాకారం: మోడీ

(మొదటి పేజీ తరువాయి)

'వన్ నేషన్-వన్ ట్యాక్స్' స్వప్నం సాకారమైంది. ఒక నగరం నుంచి మరో నగరానికి వస్తు రవాణా సులభమవుతోంది. రాష్ట్రాల మధ్య వస్తు రవాణా కూడా ఇకపై చౌకగా మారుంది. నిత్యావసర వస్తువులపై కేవలం 5 శాతం మాత్రమే పన్ను. జిఎస్టి కొత్త సంస్కరణలతో ఆర్థిక వ్యవస్థ మరింత పరుగులు పెడుతుంది. పేదలు, మధ్య తరగతి ప్రజలు ఉపయోగించే అనేక వస్తువులపై సున్నా శాతం జిఎస్టి ఉంటుంది. కొన్ని వస్తువులపై 5 శాతం జిఎస్టి మాత్రమే ఉంటుంది. మధ్యతరగతి ప్రజలపై పన్ను భారం తగ్గించేందుకే రూ.12 లక్షల వరకూ ఐటి మినహాయింపు ఇచ్చాం." అని మోడీ అన్నారు.జిఎస్టి తగ్గింపుతో దుకాణాల యజమానులు కూడా సంతోషంగా ఉన్నారు అని మోదీ పేర్కొన్నారు. "నాగరిక్ దేవోభవ.. నినాదంతో మేం ముందుకెళ్తున్నాం. జిఎస్టి తగ్గించడంతో కుటీర పరిశ్రమలకు ఎంతో మేలు జరుగుతోంది. దేశ ప్రజలంతా స్వదేశీ మంత్రం పాటించాల్సిన అవసరం ఉంది. విదేశీ వస్తువుల వినియోగం తగ్గించాల్సిన అవసరం ఉంది. హెూటల్స్ సేవలపై కూడా జిఎస్టి తగ్గించాం. కొత్త సంస్కరణలు సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఊతమిస్తాయి.ఎంఎస్ఎంఇలకు అత్యధిక ప్రయోజనం చేకూరేలా మార్పులు చేశాం" అని మోడీ తెలిపారు.

## ఏడు యుద్ధాలు ఆపా.. 'నోబెల్' నాకే ఇవ్వాలి?: ట్రంప్

(మొదటి పేజీ తరువాయి)

తనకు గౌరవం ఉందని అంటూ, వారు అమెరికాతో వ్యాపారం చేయాలను కుంటున్నారని అన్నారు. తాను నివారించిన యుద్ధాలను ఏకరవు పెడుతూ, భారత్- పాకిస్తాన్, థాయిలాండ్- కంబోడియా, అర్మేనియా -కొసావో, సెర్బియా, ఇజ్రాయెల్ - ఉరాన్, ఈజిప్ట్- ఇథియోపియా, రువాండా - కాంగో యుద్ధాలు తన కారణంగానే ఆగిపోయాయని అమెరికా ప్రెసిడెంట్ చెప్పారు. వాటిలో 60శాతం వాణిజ్యం కారణంగానే ఆగిపోయాయని వెల్లడించారు. భారతదేశం-పాకిస్తాన్ అణ్వాయుధాలు గల దేశాలని, రెండు దేశాలు యుద్ధం ఆపని పక్షంలో వాణిజ్యం నిలిచిపోతుందని తాను హెచ్చరించడంతో వారు యుద్ధం నిలిపివేశారని ట్రంప్ మరో సారి పేర్కొన్నారు.రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధాన్ని ఆపగలిగితే, తనకు నోబెల్ బహుమతి ఇచ్చే అవకాశం ఉందని తనకు తెలిపారని ట్రంప్ వివరించారు. సరే మిగతా ఏడు యుద్ధాలను నివారించిన సంగతి ఏమిటని. ఒక్కో యుద్ధం నివారణకు ఒక్క నోబెల్ బహుమతి రావాలని ఆయన అన్నారు. కానీ, రష్యా -ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపివేస్తే, శాంతి బహుమతి పొందగలరని తెలిపారని అమెరికా ప్రెసిడెంట్ వివరించారు. రష్యా - ఉక్రెయిన్ యుద్ధం చాలా పెద్దయుద్ధం అని ట్రంప్ అన్నారు. రష్యా ప్రెసిడెంట్ పుతిన్ తో తనకు మంచి సంబంధాలు ఉండడంతో ఆ యుద్ధం నివారణ సులభంగా జరగగలదని తాను భావించానని ట్రంప్ తెలిపారు. పుతిన్ వైఖరి నిరాశ కలిగించిందని చెబుతూ, ఏమైనా యుద్ధం నివారించి, శాంతి నెలకొల్పి తీరతాం అన్న ఆశాభావాన్ని ట్రంప్ వ్యక్తం చేశారు.

## చిట్టి తల్లీ నిశ్చింతగా చదువుకో..

(మొదటి పేజీ తరువాయి)

పంపితే తల్లికి వందనం వస్తుందని, చక్కనైన యూనిఫామ్, పుస్తకాలు, బ్యాగు, బూట్లు, సాక్సులు, బెల్టు ఇస్తున్నామని లోకేష్ స్పష్టం చేశారు. సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం పెడుతున్నామని, మన బడిలో పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించి ప్రయోజకులుగా తీర్చిదిద్దే బాధ్యత మాది అని పేర్కొన్నారు. పిల్లల భద్రత -భవితకు భరోసానిచ్చే బడికి మించిన సురక్షిత ప్రదేశం లేదని, విద్యకు పిల్లలను దూరం చేయొద్దని తల్లిదండ్రులను వేడుకుంటున్నానన్నారు.

## డివైడర్‌ను ఢీకొట్టిన కారు..

(మొదటి పేజీ తరువాయి)

ఆసుపత్రికి తరలించారు. మృతులను లక్ష్మణ్ (70), సుబ్బాయమ్మ (65), హేమంత్ (25)గా గుర్తించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## రాష్ట్రంలో మూడు రోజుల పాటు వర్షాలు

**తొలి అక్షరం/హైదరాబాద్: సెప్టెంబర్ 21:** తూర్పు బంగాళాఖాతం దాని సమీపంలోని ఉత్తర బంగాళాఖాతంలో ఈ నెల 25వ తేదీ నాటికి అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని ఈ ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. దీంతో సోమవారం రాష్ట్రంలో నిర్మల్, నిజామాబాద్, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో అక్కడక్క భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని వాతావరణ కేంద్రం ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. అలాగే రాష్ట్రంలో మరో రెండు రోజుల పాటు పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

## గాజాపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు... 34 మంది మృతి

**తొలి అక్షరం/కైరో: సెప్టెంబర్ 21:** ఐక్యరాజ్యసమితిలో పాలస్తీనా దేశాన్ని గుర్తించేందుకు అనేక దేశాలు సిద్ధమవుతున్న నేపథ్యంలో ఇజ్రాయెల్ శనివారం రాత్రివేళ గాజా నగరంపై వైమానిక దాడులు చేసి 34 మంది పాలస్తీనీయుల ప్రాణాలు తీసింది. వారిలో పిల్లలు కూడా ఉన్నారని షిఫా ఆసుపత్రి ఆరోగ్య అధికారులు తెలిపారు. కాగా తాము హమాస్ సైనిక వసతులను పూర్తిగా ధ్వంసం చేయాలనకుంటున్నట్లు ఇజ్రాయెల్ ప్రకటించింది. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సోమవారం సమావేశం కానున్నది. ఇందులో అనేక దేశాలు పాలస్తీనాను ఓ దేశంగా గుర్తించాలనుకుంటున్నారు. వాటిలో యుకె, ఫ్రాన్స్,కెనడా, ఆస్ట్రేలియా, మల్టా, బెల్జియం, లగ్జెంబర్గ్ వంటివి ఉన్నాయి.ఇజ్రాయెల్ గత 23 నెలల్లో 65000కు పైగా గాజా ప్రజలను చంపేసింది. గాజాలో ఇప్పుడు 90 శాతం మంది నిరాశ్రయులయ్యారు. అక్కడ ఓ మానవ సంక్షోభం నెలకొని ఉంది. క్షామం విలయతాండవం చేస్తోంది.గాజా నగరం నుంచి పాలస్తీనీయులు కాలినడకన, కార్ల ద్వారా వెళ్లిపోతున్నారు. హమాస్ చేతిలో బందీలుగా ఉన్న ఇజ్రాయెలీల కుటుంబీకులు మాత్రం కాల్పుల విరమణ జరగాలని కోరుకుంటున్నారు.

## ఆ విషయంలో చిన్నపిల్లాడిలా జగన్ మారాం చేస్తున్నారు: హెూంమంత్రి

(మొదటి పేజీ తరువాయి)



ఎద్దేవా చేశారు. ప్రజా సమస్యలు చర్చించడానికి అసెంబ్లీ ఒక మంచి వేదిక అని, జగన్ అసెంబ్లీకి రాకపోతే మిగిలిన వైసిపి ఎమ్మెల్యేలను అస్లెంబీకి పంపాలన్నారు. ప్రతిపక్ష హెూదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తానంటూ చిన్నపిల్లాడిలా జగన్ మారాం చేస్తున్నారని చురకలంటించారు. వైసిపి హయాంలో చంద్రబాబుకు అవమానం జరిగితే ఆయన ఒక్కరే వాకౌట్ చేశారని, లిక్కర్ స్కామ్‌పై నివేదిక వచ్చాక మాట్లాడతానని అనిత స్పష్టం చేశారు.

# రాష్ట్రం అంతా సౌభాగ్యంగా ఉండాలి

### ఈ తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగ తో సుఖశాంతులు పెంపొందాలి

### మహిళలు సంపదతో ఆర్థికంగా ఎదగాలి

### హనుమకొండ వేయి స్తంభాల దేవాలయం వద్ద రాష్ట్ర స్థాయి బతుకమ్మ పండుగ ప్రారంభోత్సవం లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

### ప్రారంభోత్సవ వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తో పాటు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, దనసరి అనసూయ సీతక్క, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యేలు, ఇతర ప్రముఖులు





**తొలి అక్షరం/హన్మకొండ, సెప్టెంబర్ 21:** ప్రకృతిలో లభించే తీరొక్క పూలతో తొమ్మిది రోజుల పాటు మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో గౌరమ్మను పూజిస్తారని, వారి పూజలు ఫల ప్రదమై రాష్ట్రంతో పాటు ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం తెలంగాణ సంగీత అకాడమీ ఆధ్వర్యంలో కాళోజి కళా క్షేత్రంలో కాకతీయ నృత్య ప్రదర్శనతో పాటు, వేయి స్తంభాల గుడి వద్ద బతుకమ్మ పండుగ ప్రారంభోత్సవ కార్య క్రమాల్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, శాసన మండలి డిప్యూటీ ఛైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, తదితరులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా బతుకమ్మ పండుగ ప్రారంభోత్సవ కార్యక్రమం పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళలతో కలిసి ప్రారంభించుకోవడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి బతుకమ్మ పండుగను పురస్కరించుకొని పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ పండుగను మహిళలు ఎంతో శ్రద్ధతో పూజలు నిర్వహిస్తారని, గౌరమ్మను ఎంతో భక్తి శ్రద్ధలతో పూజిస్తారు అన్నారు. ఈ బతుకమ్మ పండుగ తొమ్మిది రోజుల పలవంతం కావాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో మహిళలంతా ఆర్థికంగా ఎదగడంతో పాటు శక్తివంతులుగా ఎదగాలని అన్నారు. అంతకుముందు హనుమకొండ బాల సముద్రంలోని కాళోజి కళా క్షేత్రంలో కాకతీయ నృత్య నాటకోత్సవం ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని తెలియజేస్తూ తెలంగాణ సంగీత, నాటక అకాడమీ ఛైర్ పర్సన్ ఆచార్య అలేఖ్య పుంజాల ఆధ్వర్యంలో ప్రదర్శించిన నృత్య నాటకాన్ని డిప్యూటీ సీఎం, మంత్రులు, ఎంపి, ఎమ్మెల్యేలు, ఇతర ప్రముఖులు తిలకించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ ఉత్సవం మన సంస్కృతి సంప్రదాయాలకు నిదర్శనం గా ఉందని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని ఆడపడుచులకు అందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మంత్రులు కొండా సురేఖ, సీతక్క స్వయంగా బతుకమ్మ పాటలు పాడుతూ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లాలో కలెక్టర్లు స్నేహ శబరీష్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, ఇతర అధికారులు, పాల్గొన్నారు.

# అమర వీరుల కుటుంబాలకు 25 వేల పెన్షన్ ఇవ్వాలి

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 21:**


తెలంగాణ అమరవీరులను స్మరించుకుంటూ వారి త్యాగాలను భవిష్యత్తు తరాలకు అందించడమే పెత్తర మాస రోజు అమరులకు బియ్యమిచ్చే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం అభిప్రాయపడ్డారు. తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం. నరసయ్య అధ్యక్షతన గన్ పార్క్ లోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ అమరవీరులకు బియ్యమిచ్చే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో శ్రీకాంతాచారి ,యాదయ్య వంటి విద్యార్థుల బలిదానాల త్యాగఫలమే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రమని అన్నారు. వారి త్యాగాలను, పోరాటాలను భవిష్యత్తు తరాలకు అందించడమే తమ ప్రధాన ఉద్దేశమని ఆయన తెలిపారు. ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు రూ. 25వేల పెన్షన్ ఇవ్వాలని, తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారికి ఇచ్చిన హామీలను నెరవేర్చే ప్రక్రియను ప్రారంభించాలని ఈ సందర్భంగా కోదండరాం ప్రభుత్వానికి సూచించారు.తెలంగాణ మహిళలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ బతుకు పోరాటమే బతుకమ్మ పండుగ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి కార్మిక విభాగం కన్వీనర్ ఆకుల శ్రీనివాస్, బిసి జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ జస్వంత్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె వినయ్, ఆషప్ప, తెలంగాణ ఉద్యమకారులు ఆనందం ,బండి రమేష్, ఆర్‌టిసి జెఎసి లాలయ్య, జన సమితి నాయకులు భద్రగామ ఆంజనేయులు, హనుమంతు రెడ్డి, విజయ్ కుమార్, తిరుమల్, రవి కాంత్, బట్టల రామచందర్, బాలరాజు, జహీర్, మెరుగు శ్రీనివాస్ యాదవ్, జైపాల్ రెడ్డి, లక్ష్మణ్, సురేష్, రమేష్, హనుమంతు గౌడ్, మాణిక్యం, ఇస్మాయిల్, రసూల్, సుధాకర్, నాగభూషణం, యాదగిరి, కృష్ణ ,బల్వంతు ,రాజు, శేఖర్ మురళి అంజి తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు సాయం అందించడంలో ప్రభుత్వం విఫలం: హరీష్ రావు

(మొదటి పేజీ తరువాయి)

వెంటనే చేపట్టాలన్నారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ ఎంఎల్ఎల అంశంపై కూడా ఆయన స్పందించారు. బహిరంగంగా పార్టీ కండువా మార్చుకుని పార్టీ మారడంలేదనడం సిగ్గుచేటు అని చురకలంటించారు. పార్టీ మారమని మారిన నేతలు చెబుతున్నారని, మారలేదని రేవంత్ చెప్పడం సరికాదన్నారు. తెలంగాణ దసరా, బతుకమ్మ పండుగులను ప్రజలు అంగరంగా వైభవంగా జరుపుకుంటున్నారని, బతుకమ్మ పండుగకు నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వానికి హరీష్ రావు విజ్ఞప్తి చేశారు. పండుగ పూట గ్రామాల్లో చెత్త ఎత్తడానికి, ట్రాక్టర్లలో డీజిల్ పోయడానికి డబ్బులు లేవన్నారు.వానాకాలానికి ముందు నాలాలన్నీ క్లీన్ చేయాలని, గతంలో కెసిఆర్ నాయకత్వంలో తలసాని శ్రీనివాస్ యాదవ్, కేటీఆర్ హైదరాబాద్ నగరంలో నాలాలన్నీ క్లీన్ చేయించేవారని, రేవంత్ రెడ్డి మున్సిపల్ శాఖ మంత్రిగా ఉంటూ బస్తీలను పట్టించుకోవడం లేదని, నాలాలు క్లీన్ చేయకపోవడం వల్ల నాలాల నుండి వరద వచ్చిందన్నారు. ఈ వరదలతో ఇంట్లో ఉన్నటువంటి నిత్యావసర వస్తువులు కూడా కొట్టుకుపోయాయని, తినడానికి కూడా ఇబ్బంది పడే పరిస్థితి వచ్చిందని, రేవంత్ ప్రభుత్వం ఒక్క రూపాయి సహాయం కూడా వరద బాధితులకు చేయలేదని ధ్వజమెత్తారు. హైదరాబాద్ నగరంలో 8 మంది నాలాల్లో కొట్టుకుపోయి చనిపోయారని, ఆ చావులకు కారణం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం కాదా? అని హరీష్ రావు ప్రశ్నించారు.

## గాజులరామారంలో 275 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నాం: రంగానాథ్



**తొలి అక్షరం/హైదరాబాద్:సెప్టెంబర్ 21:** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారంలో ప్రభుత్వ భూముల ఆక్రమణలను తొలగిస్తున్నామని హైడ్రా కమిషనర్ రంగానాథ్ తెలిపారు. రెవెన్యూ అధికారులు, పోలీసుల సాయంతో ఆక్రమణలు తొలగించామని, రూ.13 వేల కోట్లకు పైగా విలువు ఉన్న 275 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నవారిలో రాజకీయ నేతలు, ఉన్నతాధికారులు ఉన్నారని వెల్లడించారు. 40 ఎకరాల్లో పేదలు నివాసాలు ఏర్పాటు చేసుకున్నారని, అధికారులతో స్థానిక నేతలు కుమ్మక్కై పేదల స్థలాలు విక్రయించారని, ఆరు నెలల్లో ఐదుసార్లు స్థానికులతో హైడ్రా, రెవెన్యూ అధికారులు మాట్లాడారని, కబ్జాలను తొలగించి ప్రభుత్వ భూములను వెనక్కి తీసుకుంటున్నామని రంగానాథ్ వివరించారు. పేదలు నివసిస్తున్న ప్రాంతాలను హైడ్రా తొలగించడంలేదని, వాణిజ్య షెడ్లు, కాంపౌండ్ గోడలు, గదులు నిర్మించిన వాటిని తొలగించామని, కబ్జాదారుల నుంచి ప్రభుత్వ భూమిని వెనక్కి తీసుకొని కంచె ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ధనవంతులకు ఇచ్చిన కొన్ని పట్టాలు నకిలీవని తేలిందన్నారు.

## నాగార్జున సాగర్‌కు పోటెత్తిన వరద.. 26 గేట్లు ఎత్తివేత

**తొలి అక్షరం/నల్లగొండ, సెప్టెంబర్ 21:** నల్లగొండ జిల్లాలోని నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు వరద పోటెత్తింది. దీంతో ప్రాజెక్టు నిండు కుండలా మారింది. సాగర్ 26 గేట్లు ఎత్తి దిగువకు విడుదల చేశారు. దీంతో కృష్ణమ్మ ఆంధ్రా వైపు పరుగులు పెడుతు తోంది.సాగర్ జలాశయం ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో 2,58,272 క్యూసెక్కులుగా ఉంది. సాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుత నీటిమట్టం 587.40 అడుగులుగా ఉంది. సాగర్ పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 312.04 టీఎంసీలు, ప్రస్తుత నీటి నిల్వ 305.74 టీఎంసీలుగా ఉంది.

## నా కుటుంబ నుంచి నన్ను దూరం చేసిన వాళ్లని వదలను: కవిత



**తొలి అక్షరం/సిద్ధిపేట: సెప్టెంబర్ 21:** చింతమడకలో బతుకమ్మ వేడుకలకు మాజీ ఎమ్మెల్సీ కవిత హాజరయ్యారు. ఈ వేడుకల్లో కవిత భావోద్వేగానికి లోనయ్యారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. ఈ ఏడాది ప్రత్యేక పరిస్థితిలో ఇక్కడకు వచ్చాను అని అన్నారు. "ఉద్యమం మొదలయ్యాక కెసిఆర్ ఇక్కడికి మరొకరిని తెచ్చిపెట్టారు. కొందరు సిద్ధిపేట.. చింతమడక తమ సొంత ప్రాపర్టీలా వ్యవహరిస్తున్నారు. చింతమడక చిరుతపులులను కన్న నేల. రాజకీయంగా ఆంక్షలు పెడితే మళ్లీ ఇక్కడకు వస్తా. కెసిఆర్‌కు మచ్చ తెచ్చే పనులు కొందరు చేశారు. ఇదే విషయం నేను చెబితే నన్ను బద్నాం చేశారు. నా కుటుంబం నుంచి నన్ను దూరం చేసిన వాళ్లను వదలను. ఈ గడ్డ ఎవరి జాగీరూ కాదు.. ఆంక్షలు పెడితే మళ్లీ మళ్లీ వస్తా" అని కవిత అన్నారు.

# అభివృద్ధిని తట్టుకోలేని ప్రతిపక్షం

- రమణారెడ్డి పార్టీ మారి స్వలాభం చూసుకున్నారు...
- కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చాటింది
- దూషించే ముందు మీ పనులు గుర్తు చేసుకోండి
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్



**తొలి అక్షరం/గణపురం:** భూపాలపల్లి అభివృద్ధి మార్గంలో దూసుకుపోతున్న క్రమంలో కొందరు కావాలని తప్పుడు ఆరోపణలు మోపుతున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్ మండిపడ్డారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మాజీ ఎమ్మెల్యే రమణారెడ్డి పార్టీ మారి స్వలాభం కోసం కాంగ్రెస్ కార్యకర్తలను నష్టపరిచారని విమర్శిస్తూ, తన ప్రభుత్వ హయాంలో భూకబ్జాలు, ఇసుక వినియోగం, మైలారం గుట్టపై ప్రభుత్వ భూమి స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకున్నారని రాజేందర్ ప్రశ్నించారు. అభివృద్ధి పథకాలు, రోడ్ల నిర్మాణం, విద్యా రంగంలో సంస్కరణలు సత్యనారాయణ రావు కృషి ఫలితమని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, ఎమ్మెల్యేను దూషించే ముందు తమ పనులను గుర్తు చేసుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ వైస్ చైర్మన్ దూడపాక శంకర్, చోటే మియా, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్, మండల అధికార ప్రతినిధి మామిళ్ళ మల్లికార్జున గౌడ్, సీనియర్ నాయకులు బోనాల రాజమౌళి, ఉమ్మడి వెంకటేశ్వర్లు, మోతపోతుల శివ శంకర్ గౌడ్, దూడపాక దుర్గయ్య, పుప్పాల రామారావు, కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ ఓరుగంటి కృష్ణ, మాజీ వార్డ్ మెంబర్ గంధం సుధాకర్, మాజీ వార్డ్ మెంబర్ గంధం ఓధాకర్, దూడపాక శ్రీనివాస్, మహమ్మద్ సైదులు, ఎస్.కె మౌలా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆలేరులో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 21:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రాంగణంలో ఆలేరు పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలేరు పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు పాశికంటి శ్రీనివాస్ మరియు ప్రధాన కార్యదర్శి చిక్క శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సహకార ఉద్యమ పితామహుడు, తెలంగాణ ఉద్యమ పోరాట యోధుడు,భారత స్వాతంత్ర ఉద్యమ కాగడా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలను స్మరించుకోవడం జరిగింది.వారు హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్లో చేరి తన రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టి సమాజానికి ఎన్నో రకాల సేవలను అందించడం జరిగింది.వారు శాసన సభ్యునిగా, డిప్యూటీ స్పీకర్గా,మంత్రిగా ఎన్ని రాజకీయ పదవులు అనుభవించినా అతనికి తృప్తిని ఇవ్వలేకపోయింది.అందుచేత తెలంగాణ తొలి,మలిదశ ఉద్యమ కాగడై తెలంగాణ ఆత్మాభిమానం దెబ్బతిన్న ప్రతిసారి తన నిరసన గలాన్ని వినిపిస్తూ,ప్రాంతమా - పదవా అనే ప్రస్తావన వచ్చినప్పుడు నిస్సందేహంగా తన పదవులను వదిలేసి తెలంగాణ ఉద్యమానికి ఊపిరి అందించడం జరిగింది.ఇంతటి మహానుభావుడు పద్మశాలి ముద్దుబిడ్డ అయినందుకు గర్వపడుతున్నామని తెలియజేశారు.ప్రతి ఒక్కరూ బాపూజీని స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్ తరాలకు మార్గ దర్శకులు అవ్వాలని సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బేతి రాములు, బింగి నరసింహులు,బడుగు జహంగీర్,గుండు జగన్మోహన్, ఆడెపు బాలస్వామి,బేతి శ్రీనివాస్,గట్టు రాజు,రాచర్ల నరసింహులు,గుజ్జ అశోక్ మెరుగు శ్రీధర్,భోగ సంతోష్, బొంతపల్లి మధు,రేగుటి వెంకటేష్,చింతకింది సిద్ధులు, దొంత వెంకటేష్,వెంకటేష్,చిట్టి మిల్ల కృష్ణ,బేతి నాగరాజు,బేతి చందు,చింతకింది ఉమేష్,భేతి ఆంజనేయులు,బోడ శ్రీశైలం, చింతకింది గణేష్,చింతకింది గిరి ప్రసాద్,యాకుబ్ స్వామి,తదితర కుల బాంధవులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## చౌటుప్పల్‌లో 9వ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి






**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 21:** యాదాద్రి భువనగిరి జిల్లా మునుగోడు నియోజకవర్గం చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలో 9వ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి,కోమటిరెడ్డి సుశీలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. కంటి వైద్య పరీక్షలు చేయించుకుంటున్న తీరును పరిశీలించారు.వైద్య పరీక్షలు చేయించుకుంటున్న వారిలో ఎంత మంది ఆపరేషన్లకు ఎంపిక అవుతున్నారని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.వైద్య పరీక్షలు చేయించుకోడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి భోజన వసతి కల్పించి స్వయంగా భోజనం వడ్డించారు. అక్కడే అందరితో కలిసి భోజనం చేశారు.ఫీనిక్స్ ఫౌండేషన్,శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాలకు భారీ స్పందన వస్తోంది.మునుగోడు నియోజకవర్గంలో ఇప్పటికే నిర్వహించిన 8 ఉచిత కంటి వైద్య శిబిరాలలో 5789 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి 1248 మందికి కంటి ఆపరేషన్లు సక్సెస్ ఫుల్ గా పూర్తి చేశారు.





## మండల ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన కూరెళ్ల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 21:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు ఎం మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన కూరెళ్ళ కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూరెళ్ళ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఆరేడ్ల వెంకట్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన సన్మాన గ్రహీతలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లెర్ల గజిటేడ్ ప్రధానోపాధ్యాయులు డాక్టర్ శ్రీనివాసరావుని,కూరెళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ సాంఘీక శాస్త్రం జి. సైదులుని,మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పోతిరెడ్డిపల్లి ఎస్జీటీ రామకృష్ణని,పల్లెర్ల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మోహన్ కుమార్ ని,రాఘవాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఎస్జీటీ శైలజని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కూరెళ్ళ ఉపాధ్యాయులు వి. అంజయ్య , కె. శ్రీనివాస్ ,ఏ. జానయ్య ,జి. వెంకన్న ,ఎన్. సురేందర్, జి. అండమ్మ ,ఏ .వేణు డి. మత్స్యగిరి, ఏ. రామానుజమ్మ, ఎం. కృష్ణ,జి. రాజయ్య,జాకీర్ మరియు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## టంగుటూరులో కొండా లక్ష్మణ్ బాపూజీ 13వ వర్ధంతి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 21:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం టంగుటూరు గ్రామంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు ఎలగందుల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఆదివారం రోజున స్వర్గీయ కొండా లక్ష్మణ్ బాపూజీ 13వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని స్మరించుకుంటూ తెలంగాణ తొలి దశ ఉద్యమము చేపట్టిన పద్మశాలి ముద్దుబిడ్డ కొండా లక్ష్మణ్ బాపూజీ. పద్మశాలి సమాజం కోసం అహర్నిశలు పాటుపడిన మహోన్నతమైన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ. మంత్రి పదవిలో చేరి ఆ మంత్రి పదవినే తెలంగాణ కోసం త్యాగం చేసిన మహోన్నతమైన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ. చివరి దశలో తెలంగాణ కోసం ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద నిరాహార దీక్ష చేపట్టిన ఉన్నత విలువలు కలిగిన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ. వారిని స్మరించుకుంటూ ఘనమైన నివాళులు అర్పిస్తూ పద్మశాలి కుల బందువులు, చేనేత కళాకారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల ఎంపిక..





**తొలి అక్షరం/నరసింహుల పేట సెప్టెంబర్21:** మండల కేంద్రంలోని హైస్కూల్ ప్రాంగణంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికలు నిర్వహించారు. ఈనెల 25 నుండి 28 వరకు నిజామాబాద్ జిల్లా మక్తల్ మండలంలో జరగబోయే 35వ సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి బాలబాలికల కబడ్డీ పోటీలను కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ పోటీలలో 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఇందులో 14 మంది బాలురు, 14 మంది బాలికలను ఎంపిక అయ్యారు. కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గాడిపెల్లి సతీష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి తోట సురేష్,వైస్ ప్రెసిడెంట్ సైదులు, గణపురం సోమన్న, సీనియర్ క్రీడాకారులు మురళి, జానకిరామ్, అనిల్, విజయ్, రాజు, ఈశ్వర్, మధు పీఈటీలు శంకర్ నాయక్, వరప్రసాద్, సురేష్,అమీర్ పాషా,రాంపల్లి లక్ష్మయ్య, కాస యాకయ్య, అలవాల శ్రీను పాల్గొన్నారు.

## పండుగ పూట తెలంగాణ ఆర్టీసీ బాదుడే బాదుడు




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 21:** తెలంగాణ రాష్ట్రంలో మహిళలు పూజించే అతిపెద్దది అతిగొప్పదైన బతుకమ్మ పండుగను మరియు దసరా పండగలను పురస్కరించుకుని ఊర్లకు చేరుకునే జనాలను ప్రత్యేక బస్సులు పేరిట 50%శాతం బస్సు చార్జీలు పెంచి జనాలను బాదుడే బాదుడు. ఈ పండుగ పూట సమయం దొరికిందని ప్రత్యేక బస్సులు అని దోచుకుంటున్న ఆర్టీసీ అంటున్న ప్రజలు. ప్రజలకు ఉన్న బస్సులే సరిపోతలేవు అంటునే ఈ ప్రత్యేక బస్సులు ఏలా వచ్చాయి అంటున్న ప్రయాణికులు. ఫ్రీ బస్సులు ఏవ్వరు ఇవ్వమని అడిగారు. ఏందుకు ఇలా దోచుకుంటున్నారు అంటున్న ప్రయాణం చేస్తున్న ప్రయాణికులు. దసరా సెలవుల నేపధ్యంలో 50% శాతం పెరిగిన ఆర్టీసీ బస్సుల ఛార్జీలు. ఉప్పల్ నుండి తొర్రూర్ కు సాధారణ రోజుల్లో సూపర్ లగ్జరీ బస్సు టికెట్ ఛార్జీ రూ,, లు 300/- ఉండగా ఇప్పుడు పండుగ సందర్భంగా అదే ఉప్పల్ నుంచి తొర్రూర్ కి సూపర్ లగ్జరీ బసుకు 50 శాతం పెంచి ఇప్పుడు రూ,, లు 430/-గా పెంపుతో వసూలు చేస్తున్న ఆర్టీసీ యాజమాన్యం.ప్రజా ప్రభుత్వం అంటూనే ఇలా చేయడం ఏమిటి అంటున్న ఆర్టీసీ బస్సులలో ప్రయాణిస్తున్న ప్రయాణికులు.

## జిపఉపా కూరెళ్లలో ఉత్తమ ఉపాధ్యాయులు సైదులుకి సన్మానం

### కూరెళ్ల జిపఉపా ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 21:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ సాంఘీక శాస్త్రం ఉపాధ్యాయులు జి సైదులు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతను ప్రధానోపాధ్యాయులు డాక్టర్ శ్రీనివాసరావు మరియు ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు.



## ఎంబీబీఎస్ సీటు సాధించిన భవ్యశ్రీని సన్మానించిన నాయకులు



**తొలి అక్షరం/ గణపురం:** మండల కేంద్రానికి చెందిన ఎమ్మార్పీఎస్ భూపాలపల్లి జిల్లా నాయకులు బొల్లి బాబు ప్రేమలత కుమార్తె బొల్లి భవ్యశ్రీకి ఆసిఫాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించిన సందర్భంగా ఆదివారం అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు రాజేందర్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించడం సన్మానించారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ రాష్ట్ర వైస్ చైర్మన్ దూడపాక శంకర్, మాజీ సర్పంచ్ కట్ల శంకరయ్య, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఆరుముళ్ళ ఎల్లస్వామి, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు దూడపాక దుర్గయ్య, ఆలూరి మొగిలి, ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి ఎలుక పెల్లి రమేష్, ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు దూడపాక శ్రీనివాస్, కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు దూడపాక పున్నం పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా చిత్ర పటానికి ఘన నివాళులు

### - అర్పించిన ఆత్మకూరు ఎం భక్త మార్కేండేయ పద్మశాలి సంఘం నాయకులు




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 21:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో ఆదివారం రోజున ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన పదవులను,ఆస్తులను త్యాగం చేసిన తెలంగాణ వాది,బడుగు బలహీన వర్గాల స్ఫూర్తి ప్రదాత కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి 13వ వర్ధంతి సందర్భంగా వారి స్మృతికి ఘన నివాళులు అర్పించిన ఆత్మకూరు (ఎం)భక్త మార్కేండేయ్య పద్మశాలి సంఘం నాయకులు.

## ఘనంగా బతుకమ్మ వేడుకలు



**తొలి అక్షరం/దంతాలపల్లి సెప్టెంబర్ 21:** మండల కేంద్రంతోపాటు దాట్ల పెద్ద ముప్పారం కుమ్మరి కుంట్ల పలు గ్రామాల్లో ఆదివారం ఘనంగా జరుపుకున్నారువివిధ గ్రామాల ఆలయాల్లో వద్ద మహిళలు బతుకమ్మ ఆడారు. స్థానిక పోలీసులు ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ముందుకు జాగ్రత్తలు తీసుకున్నారు. మండలంలోని పెద్ద ముప్పారం దాట్ల వద్ద పెద్ద పెద్ద బతుకమ్మలతో మహిళలు చెరువు వద్దకు చేరుకుని ప్రత్యేక పాటలతో బతుకమ్మ వేడుకలను జరుపుకున్నారు.

## జిల్లా ప్రధాన కార్యదర్శిగా నమెల రాజయ్య గౌడ్ నియామకం

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 21:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం రాఘవాపురం గ్రామానికి చెందిన నమెల రాజయ్య గౌడ్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు జక్కే వీరస్వామి గౌడ్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాజయ్య గౌడ్ మాట్లాడుతూ గౌడ సంఘం కోసం అహర్నిశలు కృషి చేస్తానని కల్లుగీతా కార్మికులకు అండగా ఉంటానని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఉన్న గీతా కార్మికులకు సేఫ్టీ మోకులు వెంటనే అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. నాకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు జక్కే వీరస్వామి గౌడ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైరి విశ్వనాథం గౌడ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.


జై గౌడన్న చైతన్యం ఐక్యత పోరాటం జై పాపన్న

సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంఘం

తెలంగాణ రాష్ట్రం, రి.నెం. 769/2018

ఇ.నెం. 12-1-1119/83, లాలగూడ, సికింద్రాబాద్, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం.

జక్కె వీరస్వామి గౌడ్
వ్యవస్థాపక అధ్యక్షులు
సెల్: 9951229452

తేది : 21.09.2025

నియామక పత్రం:

సర్వాయి పాపన్న మోకుదెబ్బ (గౌడ సంఘం) T.S. రాష్ట్ర / జిల్లా / మండలం / గ్రామ, యూత్ కమిటీలో శ్రీ నమిలే రాజయ్యగౌడ్ జిల్లా ప్రధానకార్యదర్శి యాదాద్రి భువనగిరి(గ్రా.రాఘవపురం మం.ఆలేరు) వారిని నియమించనైనది. ఈ రోజు నుండి సంఘ నియమనిబంధనల ప్రకారము క్రమశిక్షణతో సర్వాయి పాపన్న పోరు వారసునిగా నా గౌడ గీతకార్మికుల హక్కుల కొరకు పనిచేస్తానని ఒక వేళ క్రమశిక్షణను ఉల్లంఘించినచో సంఘం నియమనిబంధనలు ప్రకారం మీ పైన చర్య తీసుకొని పదవి నుండి తొలగించబడును.

J. Veeraswamy goud
(జక్కె వీరస్వామి గౌడ్)
వ్యవస్థాపక అధ్యక్షులు
(సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంఘము) T.S.

## తిరోక్క పూలతో ఎంగిలి పూల బతుకమ్మ

**ఒక్కేసి పూవ్వేసి చందమామ ఒక్క చామాయే చందమామ... అంటూ పాటలతో...**

**వీర్ల చెరువు వద్ద ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు జరుపుకుంటున్న మహిళలు**





తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 21:యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు ఎం మండల కేంద్రంలోని రాంనగర్ కాలనీలో ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు. మహిళలు తిరోక్క పూలు తెచ్చి బతుకమ్మలు పేర్చి చెరువు దగ్గరికి తీసుకెళ్లి ఆటపాటలతో చుట్టు తిరుగుతూ చప్పట్లు వేస్తూ సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు సోలిపురం అరుణ, జానమ్మ ,దేవమ్మ ,జ్యోతి ,సంగీత, సుశీల ,సత్తమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

తొలి అక్షరం/దంతాలపల్లి సెప్టెంబర్ 21: వాతవరణ శాఖ హెచ్చరికతో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఉండాలని తాసిల్దార్ సునీల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు ఉండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండి పంట పొలాల వైపు వెళ్లాలన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న వాగులు పొంగి ప్రవహించే ప్రమాదం ఉండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## సాయిబాబా దేవస్థానం ట్రస్ట్ చైర్మన్గా బొట్ల పరమేశ్వర్

**శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ కమిటీ**



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 21: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని సాయిబాబా గుడి దేవస్థానం ట్రస్ట్ చైర్మన్గా మాజీ జెడ్పిటిసి సభ్యులు బొట్ల పరమేశ్వర్ ఎన్నికైన సందర్భంగా ఆలేరు పట్టణ బిఆర్ఎస్ కమిటీ శుభాకాంక్షలు తెలియజేయండం జరిగింది.

## మండల ప్రజల జీవితల్లో బతుకమ్మ వెలుగులు నింపాలి

**బిఆర్ఎస్ మాజీ మండల యూత్ అధ్యక్షులు బండి రమేష్**



తొలి అక్షరం/నరసింహుల పేట సెప్టెంబర్ 21: తెలంగాణ అస్తిత్వానికీ, సాంస్కృతిక జీవనానికి బతుకమ్మ తరతరాల ప్రతీకగా నిలిచిందని, పూలను దేవతగా కొలిచే బతుకమ్మ పండుగ ప్రపంచ సంస్కృతి సాంప్రదాయాల్లో తెలంగాణ ప్రత్యేకతను చాటుతున్నదని బిఆర్ఎస్ మండల మాజీ యూత్ అధ్యక్షులు జిల్లా నాయకులు బండి రమేష్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్ర ప్రజల జీవితంలో బతుకమ్మ వెలుగులు నింపాలి అని కొరారు.ఆదివారం నుండి ప్రారంభమవుతున్న ఎంగిలి పూల బతుకమ్మ సందర్భంగా జిల్లా డోర్నకల్ గ్రామ ప్రజలకు అయన శుభాకాంక్షలు తెలిపారు.ఎంగిలి పూలతో ప్రారంభమై సద్దులతో ముగిసే తొమ్మిది రోజుల బతు కమ్మ పండుగ,పల్లెలు,పట్టణాలలో, మహిళలు,పిల్లా పాపలతో ప్రత్యేక సాంస్కృతిక సందడి నెలకొం టుందని తెలిపారు.సబ్బండ వర్గాల భాగస్వామ్యంతో,తెలంగాణ అస్తిత్వ ఆకాంక్షలకు బతుకమ్మ ప్రధాన సాంస్కృతిక వేదికగా నిలిచిందని అన్నారు.

## కొల్లూరులో కుమ్మర సంఘం గ్రామ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 21:యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం పరిధిలోని కొల్లూరు గ్రామంలో ఆదివారం రోజున ఘనంగా జరిగిన కుమ్మర సంఘం గ్రామ కమిటీ ఎన్నికల్లో రాష్ట్ర అధ్యక్షులు నడికుడి జయంత్ రావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్కాజ్గిరి దయానంద్,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం నేతృత్వంలో జిల్లా అధ్యక్షులు ఓరుగంటి గోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు ఎన్నికలు నిర్వహించబడ్డాయి. మండల కన్వీనర్ గంగాధరి సుధీర్ కుమార్,కో కన్వీనర్ జివిలికపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో మండల కమిటీ సభ్యులు గంగాధరి సత్తయ్య, గంగాధరి పరమేశ్వర్,గంగాధరి శ్రావణ్ కుమార్,గుండ్లగూడెం శాఖ అధ్యక్షుడు గంగాధరి శ్రీనివాస్ సమక్షంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు.ఎన్నికల ఫలితంగా కట్కూరి రవి అధ్యక్షుడిగా కట్కూరి కృష్ణ మూర్తి, ఉపాధ్యక్షుడిగా కట్కూరి గోపి, ప్రధాన కార్యదర్శిగా కట్కూరి కరుణాకర్,కోశాధికారిగా కట్కూరి బిక్షపతి, సభ్యులుగా కట్కూరి పాపయ్య,కట్కూరి ఉప్పలయ్య, కట్కూరి చంద్రయ్య,కట్కూరి యాదగిరి,కట్కూరి రాములు, కట్కూరి స్వామి,కట్కూరి నరసింహులు,కట్కూరి అశోక్, కట్కూరి సిద్ధులు,కట్కూరి శ్యామ్,కట్కూరి రాజు,కట్కూరి బాలరాజు,కట్కూరి భాను ప్రసాద్, ఏదునూరి బాల్ రాజ్, ఏదునూరి భాను వంటి కార్యవర్గ సభ్యులు ఎంపికయ్యారు.గ్రామంలోని కుమ్మర కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## తెలంగాణ అమరవీరుల ఆకాంక్షలను నెరవేర్చాలి



తొలి అక్షరం/మహబూబాబాద్ :తెలంగాణ అమరవీరుల ఆకాంక్షలను ఇప్పటికైనా ప్రభుత్వం నెరవేర్చాలని జేఏసీ,టీజేఏసీ నాయకులు పిల్లి సుధాకర్, మైస శ్రీనివాస్ లు డిమాండ్ చేశారు. మహాలయ అమావాస్య సందర్భంగా మహబూబాబాద్ జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ అమరవీరులను స్మరించుకుంటూ వారి పేరిట అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో పితృ అమావాస్య సందర్భంగా పెద్దలను స్మరించుకుంటూ బియ్యం ఇవ్వడం చేస్తారని, తెలంగాణ సంస్కృతిలో భాగంగా తెలంగాణ కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల పేరిట అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామని తెలిపారు. అమరవీరుల కుటుంబాలకు ఇప్పటివరకు గుర్తింపు కార్డులు ఇవ్వలేదని వారికి గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చాయని వాటిని పూర్తిగా నెరవేర్చడంలో మాత్రం విఫలమయ్యాయని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం అమరవీరుల కుటుంబాలకు గతంలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు వడ్డెబోయిన శ్రీనివాస్, టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాష్టి రమేష్, చుంచు శ్రీశైలం, సోమ విష్ణువర్ధన్,మైస నాగయ్య, ఆరుద్ర పరమాత్మ చారి, కోట సుధాకర్, కృష్ణ ప్రసాద్, రాచకొండ ఉపేందర్, ఇరుగు మనోజ్, మహమ్మద్ వాయిద్, చిత్తారి సోమన్న, బాలరాజు, చందులాల్, చింతమల్ల నితిన్, ఎం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క ఇల్లు కూడా మా తండాకు రాలేదు

**ఇందిరమ్మ ఇల్లులు ఇవ్వండి సారూ...**

**మరిపెడ మండల కేంద్రంలోని చింతల గడ్డ తండా వాసుల ఆవేదన**

**మా తండా పై ఎమ్మెల్యే సవతి తల్లి ప్రేమను చూపిస్తున్నారు**





తొలి అక్షరం/మరిపెడ సెప్టెంబర్ 21: మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం లోని చింతలగడ్డ తండాకు ఒక్క ఇల్లు కూడా కేటాయించలేదు అనితండాలో నిరుపేదలకు ఇల్లులు కేటాయించాలి అని సవతి తల్లి ప్రేమను ఎమ్మెల్యే ఓలకబోస్తున్నడు అంటూ గ్రామస్తులు మండిపడ్డారు వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ గృహాలు కట్టిస్తామన్నారు. కానీ పక్క తండాలలో సంపన్నులకు మాత్రమే ఇల్లులు వచ్చాయని తండావాసులు వాపోయారు చింతలగడ్డ తండాలో గత ప్రభుత్వంలో డబల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించలేదని, అందుకే గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి సపోర్ట్ చేశామని వారి ఆవేదనను వ్యక్తం చేశారు చింతల గడ్డ తండాలో 500 మంది జనాభా ఉండగా, 384 మంది ఓటర్లు ఉన్నారన్నారు. అందులో 90 శాతం ఓట్లు అధికార పార్టీకే ఓటు వేశామని అన్నారు. అయినప్పటికీ కూడా మా తండా పై అధికార పార్టీకి దయ లేదన్నారు. తండాలో 15 మంది నిరుపేద ఉన్నారు. వారందరూ ఎన్నో ఏళ్ల నుంచి పూరిగుడిసెలలోనే నివాసం ఉంటున్న మనీ ఆవేదన వ్యక్తపరిచారు. పేదలైన గిరిజనులకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. డోర్నకల్ ఎమ్మెల్యే చింతలగడ్డ తండా పైన సవతి తల్లి ప్రేమను వలకబోస్తున్నారని తండావాసులు ఘాటుగా మండిపడ్డారు ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మా తండాకు ఒక్కసారి కూడా వచ్చిన దాఖలాలే లేవని వాపోయారు. ఇప్పటికైనా మా తండాను దృష్టిలో ఉంచుకొని ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆంగోత్ బోడియా శాంతి మౌనిక శివ తేజ బిచ్చ రవీందర్ వెంకన్న శ్రీను సురేష్ సోనా కళ్యాణ్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ నాయకుడు ఏలే చెంద్ర శేఖర్....



తొలి అక్షరం :యాదాద్రి వలిగొండ సెప్టెంబర్ 21: తెలంగాణ వ్యాప్తంగా బతుకమ్మ పండుగను జరుపుకుంటున్న, నా తెలంగాణ ఆడపడుచులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ దేవీ శరన్నవరాత్రులలో తొమ్మిది రోజులు దుర్గామాతని ప్రతిష్ట చేస్తారని దేశ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా తొలి అక్షరం పత్రికతో మాట్లాడుతూ చెప్పారు ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు పాల్గొన్నారు...

## కోదాడలో జరిగే పివైఎల్ రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

- ప్రగతిశీల యువజన సంఘం సహాయ కార్యదర్శి బేజాడి కుమార్




తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 21:కోదాడ పట్టణంలో ఈనెల 25, 26న జరిగే ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్)రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణ తరగతులకు యువతీ యువకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్)రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్ పిలుపునిచ్చారు.ఆదివారం రోజున ఆలేరు పట్టణంలోని రైల్వే గేట్ వద్ద కరపత్రం ఆవిష్కరించి కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు నిరుద్యోగ యువకులకు అనేక హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చి ఆ హామీలు అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. వైద్యరంగంలో ఉన్న సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. కోదాడ పట్టణంలోని లాల్ బంగ్లాలో రెండు రోజుల పాటు జరిగే క్లాసులో నిర్మాణం పని విధానం అనే సబ్జెక్ట్ పి వై ఎల్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు ఐలయ్య, ప్రస్తుత రాజకీయ పరిస్థితులు జెవి చలపతిరావు సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు,మార్క్సిస్టు మహోపాధ్యాయుల జీవిత చరిత్ర ఆవునూరి మధు సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మతం ఫాసిజం తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య, నిరుద్యోగ సమస్య మన కర్తవ్యం గౌని ఐలయ్య పి వై ఎల్ రాష్ట్ర మాజీ నాయకులు బోధిస్తారని అన్నారు. ఈ క్లాసులకు యువకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మారుజొడు సిద్ధేశ్వర్ ,సాదుల శ్రీకాంత్ జిల్లా ఉపాధ్యక్షులు వడ్లకొండ నాగరాజ్ , చెకిలం వెంకటేష్ జిల్లా సహాయ కార్యదర్శి ఎలగందుల సిద్ధులు, చిరబోయిన బాలకృష్ణ జిల్లా నాయకులు కుండె బీరయ్య, దడిగే కృష్ణ, ఆర్ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘన సత్కారం అందుకున్న చింతకింది:మల్లయ్య నేత



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 21:యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని బీసీ కాలనీలోని శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘంలో చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు గట్టు రాజు అధ్యక్షతన ఘన సత్కార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మార్కండేయ సంఘం అధ్యక్షులు పాసికంటి ఉపేందర్,పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతకింది మల్లేశం ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా బడుగు జాంగిర్,బేతి రాములు,చిక్క శ్రావణ్ ,మెరుగు శ్రీధర్,రచ్చ హనుమంత్ , మెరుగు కృష్ణ,గుర్రం నర్సింహులు, అమృతం నర్సింహులు,పాము మార్కండేయ,చలం ఎంగల్దాసు ఆంజనేయులు, కమిటీ సభ్యులు నేత ఆధారంగా జీవనం సాగిస్తున్న చేనేత కళాకారులకు త్రిఫ్ట్ ఫండ్ ఆర్డీ 2 బ్యాంకు పాస్‌బుక్‌లను పంపిణీ చేశారు. తాజాగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన చింతకింది మల్లయ్యని సంఘం తరఫున శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. చింతకింది మల్లయ్య ఆలేరు పట్టణ పద్మశాలి సంఘం స్థాపనలో కీలక పాత్ర పోషించి, ఎన్నికల ద్వారా కొత్త కమిటీని ఏర్పాటు చేసి బాధ్యతలు అప్పగించిన విషయం తెలిసిందే. ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమానికి, పద్మశాలి సమాజ అభివృద్ధికి ఆయన అందిస్తున్న సేవలు విశేషమైనవి. "సేవాస్ఫూర్తితో, సమాజాభివృద్ధి పట్ల అంకితభావంతో ముందుకు సాగుతున్న చింతకింది మల్లయ్య అని పాల్గొన్న నాయకులు తెలిపారు.

## ప్రారంభమైన బతుకమ్మ

**పితృ అమావాస్య బతుకమ్మ అంబరాన్ని అంటిన సంబరాలు**







తొలిఅక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 21: వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చిన్న కొర్పోల్ గ్రామంలో (పితృ అమావాస్య )బతుకమ్మ పండుగ ప్రారంభమైంది. ప్రతి గ్రామంలో వేద బ్రాహ్మణులకు తమ పితృదేవతల జ్ఞాపకార్థం బియ్యం తదితర వాస్తు సామాగ్రిని అప్పజెప్పి బ్రాహ్మణుల ఆశీర్వాదం పొందిన పలు వర్గాల ప్రజలు, ఇదిలా ఉండగా మహిళలు తంగేడు పువ్వు, గునుగు పువ్వు, తిరోక్క పువ్వులతో బతుకమ్మలను పేర్చి సాయంత్రం గ్రామ లలో నీ చెరువుగట్టులు, దేవాలయ ప్రాంగణాలలో, బతుకమ్మ ఆటపాటలతో అంగరంగ వైభవంగా నిర్వహించి బతుకమ్మలను నిమజ్జనం చేశారు. మరికొందరు కోలాటాలకు కోలలు , సమకూరు ఇస్తే, ఇంకొందరు మహిళలకు ఏక దుస్తులు అందించారు. దీంతో చిన్న కొర్పోల్ గ్రామాలలోని మహిళలు, చిన్నలు, పెద్దలు, అందరూ బతుకమ్మ సంబరాలను సంబరాన్ని అంటే మాదిరిగా నిర్వహించారు.

## ఘనంగా బొడ్డెమ్మ ముగింపు వేడుకలు



తొలి అక్షరం/మరిపెడ సెప్టెంబర్ 21: మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని అశోక్ కాంప్లెక్స్ బజార్ ఘనంగా మహిళలు బొడ్డెమ్మ ముగింపు పండుగను నిర్వహించారు పది రోజులురోజులు ఘనంగా మహిళలు బొడ్డెమ్మను వివిధ రకాల పూలతో బొడ్డెమ్మ ను పూజించి ప్రతిరోజు కోలాటాలు ఆటలు పాటలు నిర్వహించి బతుకమ్మ ముందు రోజు బొడ్డమ్మను నీటిలో నిమజ్జనం చేశారు ఈ కార్యక్రమంలో భారత లక్ష్మి పద్మ దివ్యవాణి నవ్య వాణి స్వప్న భవాని రాణి సుకన్య ఉష శిరీష తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ

**ఒక్కేసి పూవ్వేసి చందమామ ఒక్క చామాయే చందమామ... అంటూ పాటలతో...**

**గంగయ్య కుంట.వద్ద ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు జరుపుకుంటున్న మహిళలు**





**తొలి అక్షరం/నరసింహుల పేట సెప్టెంబర్ 21:** డోర్నకల్‌లోని అన్ని మండలాలలో తోపాటు మండల కేంద్రంలోని ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు. మహిళలు తిరోక్క పూలు తెచ్చి బతుకమ్మలు పేర్చి చెరువు దగ్గరికి తీసుకెళ్లి ఆటపాటలతో చుట్టు తిరుగుతూ చప్పట్లు వేస్తూ సంబరాలు చేసుకున్నారు.బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... బంగారు బతుకమ్మ ఉయ్యాలో.. అంటూ ఊరూరా సంబురాలు చేసుకునే రోజు రానే వచ్చింది. బతుకమ్మ సంబరాలు ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమై సద్దుల బతుకమ్మతో ముగియనుంది. యువతులు, ముత్తయిదువులు ఆడుతూ పాడుతూ అలరించే అరుదైన పండుగ బతుకమ్మ. ఇది ప్రకృతిని ఆరాధించే పెద్ద పండుగ. పూలు బాగా వికసించే కాలంలో, జలవనరులు సమృద్ధిగా పొంగిపొర్లే సమయంలో ఈ పండగ వస్తుంది. భాద్రపద అమావాస్య నుంచి తొమ్మిది రోజుల పాటు కొనసాగే ఈ వేడుకలను ఘనంగా జరుపుకునేందుకు ఆడపడుచులు సిద్ధమయ్యారు.ఒక్కో రోజు ఒక్కో రూపంలో..మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మరెండో రోజు అటుకుల బతుకమ్మమూడో రోజు ముద్దపప్పు బతుకమ్మ నాలుగో రోజు నానే బియ్యం బతుకమ్మఐదో రోజు అట్ల బతుకమ్మఆరో రోజు అలిగిన బతుకమ్మఏడో రోజు వేపకాయల బతుకమ్మఎనిమిదో రోజు వెన్నముద్దల బతుకమ్మతొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మతొమ్మిది రోజులు.. ప్రత్యేక నైవేద్యాలుపూల పండగకు సిద్ధమైన ఆడపడుచులు మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో విద్యుత్ దీపాలు మరియు మహిళలకు త్రాగునీరు ఏర్పాట్లు చేసినట్లు గ్రామ కార్యదర్శి వెంకటేశ్వర్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మహిళలు సిహెచ్ నాగలక్ష్మి స్వప్న అనుష అనసూయ శ్రావణి లలిత దేవి మమత తో పాటు తదితరులు మహిళలు పాల్గొన్నారు

# మాజీ వైస్ ఎంపీపీ బతుకమ్మ వేడుకల్లో సందడి



**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 21:** రామన్నపేట మండలం బోగారం గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ బద్దుల ఉమా రమేష్ తమ నివాసంలో బతుకమ్మను ఎత్తుకుని సందడి చేశారు.పండుగ ప్రాముఖ్యతను చాటిచెబుతూ, రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మను ఆమె తన చేతులతో పళ్ళెంలో తీసుకెళ్తూ, సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పట్ల ఆమెకు ఉన్న గౌరవాన్ని చాటిచెప్పింది. బతుకమ్మ పండుగ మహిళల ఐకమత్యానికి, ప్రకృతి ఆరాధనకు నిలువుటద్దం అని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు.మహిళలు తమ ఇంటి వద్ద బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ దుస్తుల్లో పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ వేడుకల్లో పిల్లలు, పెద్దలు అనే తేడా లేకుండా అందరూ పాలుపంచుకోవడం విశేషం.బతుకమ్మ పండుగ ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు, ఆనందాలను నింపాలని ఈ సందర్భంగా బద్దుల ఉమా రమేష్ ఆకాంక్షించారు.

# యూనిక్ ఇంగ్లీష్ మీడియా స్కూల్‌లో డిస్టిక్ లెవెల్ కుంగ్ ఫు కరాటే టోర్నమెంట్ విద్యార్థులు ప్రతిభ

**ముఖ్యఅతిథిగా విచ్చేసిన షాద్నగర్ ఎస్ఐ ప్రణయ్‌ను ఘనంగా సన్మానించిన యూనిక్ స్కూల్ ప్రిన్సిపల్ నరేందర్**

**బాల బాలికలకు కరాటే కుంగ్ ఫు తమ ఆత్మ రక్షణకై ఉపయోగపడుతుందని అని సంబోధించిన షాద్ నగర్ ఎస్ఐ ప్రణయ్**



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 21:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ డిస్టిక్ లెవెల్ కుంగ్ ఫు కరాటే టోర్నమెంట్ పోటీలలో అత్యంత ప్రతిభ కనపరిచిన విద్యార్థిని విద్యార్థులకు షాద్నగర్ ఎస్ఐ ప్రణయ్ చేతుల మీదుగా అవార్డు పంపిణీ కార్యక్రమం యూనిక్ స్కూల్ ప్రిన్సిపాల్ నరేందర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవార్డు ప్రధానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ప్రణయ్ ఘనంగా సన్మానించారు. ఎస్సై ప్రణయ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థులు క్రమశిక్షణతో అలవర్చుకోవాలని విద్యార్థినీ విద్యార్థులు భవిష్యత్తులో మరింత ముందుకు పోవాలని ఈ స్కూల్ నందు గ్రామీణ విద్యార్థులు వారిని ఎంతో చక్కగా చదువు నేర్పుతున్న ఉపాధ్యాయులకు ఎంతో రుణపడి ఉండాలని సూచించారు. ముఖ్యంగా ఈవ్ టీజింగ్ వంటివి విద్యార్థులు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బాలరాజ్ మాస్టర్,న్యూ పవర్ కుంగ్ ఫు మాస్టర్ నంది అవార్డు గ్రహీత అహ్మద్ ఖాన్ ( బ్రూస్ లీ ),కుంగ్ ఫు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఆచార్య కొండాలక్ష్మణ్ బాపూజీ 13వ వర్ధంతి



**తొలి అక్షరం:యాదాద్రి వలిగొండ సెప్టెంబర్, 21:**పద్మశాలి సంఘం అధ్యక్షుడు గంజి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అంటే , ఒక ఆకాంక్ష, ఒక ఆశయం కలిగిన ఉద్యమ నేత,.దశాబ్దాల పోరాటానికి నిలువెత్తు నిదర్శనం, నిజాం పాలనపై నిప్పులు చెరిగిన ధీరుడు.ప్రజాభ్యుదయ కంకణ ధారుడు! తెలంగాణ ఉద్యమానికి జల దృశ్యాన్ని ధారపోసిన ధీరోదాత్తుడు ఆ మహనీయుడి సేవలను మర్చిపోలేని కొనియాడారు.ఈ కార్యక్రమానికి పద్మశాలి గౌరవ అధ్యక్షుడు సాయిని యాదగిరి, ఉపాధ్యక్షుడు దొంత శ్యాంసుందర్, కోశాధికారి నామాల జగన్మోహన్ , డైరెక్టర్ పెండెం విఘ్నేష్ , గర్దాసు మనోహర్ మరియు పద్మశాలి కుల పెద్దలు గంజి నారాయణ ,దొంత శంకరయ్య, ఐటీ పాముల కుమార్ , జిల్లా నందయ్య, గంజి బాల నరసింహ, రాపోలు శ్రీనివాస్, వంగరి రమేష్, పాపని రాజు , కూరపాటి భూమయ్య, పారుపల్లి నరసింహ ,మిర్యాల శేఖర్, పున్న ఆంజనేయులు నవీన్ , వలందసు లక్ష్మీనారాయణ ,బోడ ఈశ్వర్, గంజి ధనంజయ ,పాపనీ లక్ష్మయ్య, శంకర్ పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ చౌరస్తాలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి కార్యక్రమం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 21:**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటీలో కొండ లక్ష్మణ్ బాబుజీ 13వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని రాజీవ్ గాంధీ చౌరస్తా నందు యాదాద్రి భువనగిరి జిల్లా సేవాదళ్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కొత్తగూడెం భద్రాచలం జిల్లా కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ పోత్నక్ ప్రమోద్ కుమార్. ఈ కార్యక్రమంలో ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ కొండ లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న మహా నాయకులు భువనగిరి నియోజకవర్గానికి మొదటి ఎమ్మెల్యేగా హరిజన గిరిజన బడుగు బలహీన వర్గాల వారికోసం కృషి చేసిన గొప్ప వ్యక్తి భువనగిరికి ఐటిఐ తీసుకోవచ్చిన మహానుభావుడు అమాలీల కోసం కార్మికుల కోసం కష్టజీవుల కోసం ఎంతగానో తపించి వారి యొక్క అభివృద్ధికి కృషి చేశారు. తెలంగాణ రాష్ట్రం కోసం1969లో ఉద్యమాన్ని ప్రారంభించిన మొదటి వ్యక్తి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మంత్రి పదవిని రాజీనామా చేసి ఉద్యమానికి స్ఫూర్తినిచ్చినాడు.తెలంగాణ వచ్చేవరకు ఎలాంటి పదవిని తీసుకోకుండా పోరాటం చేసిన నిస్వార్థ అభ్యుదయవాది అందరు కూడా కొండ లక్ష్మణ్ బాపూజీ ఆశయాల కొరకు అందరం కలిసి పని చేయాలని నిస్వార్థంగా ఎలాంటి లాభాపేక్షలు లేకుండా ప్రజల కోసం పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జాంగిర్ పాల్గొని కొండ లక్ష్మణ్ బాపూజీ ఆశయాల కోసం పనిచేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ధర్మశాల కమిటీ చైర్మన్ మంచుకంటి కృష్ణమూర్తి, రాష్ట్ర సేవాదళ్ ఆర్గనైజర్ పిట్టల బాలరాజ్,యాదాద్రి జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు సామల రవీందర్,టౌన్ సేవాదళ్ అధ్యక్షులు ఠాకూర్ ప్రకాష్, జితేందర్ గౌడ్,మాజీ కౌన్సిలర్ రాచమల్ల రమేష్,తదితరులు పాల్గున్నారు.

# గుండెపూడి గ్రామంలో ఘనంగా అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

**పాల్గొన్న అన్ని పార్టీల నాయకులు ఆడపడుచులు యువకులు**

**ఊర్లో ఉన్న స్నేహితులందరినీ కలిపే పండుగ బతుకమ్మ**

**చిన్న పెద్ద అందరూ కలిసి సంతోషంగా జరుపుకునే పండుగ బతుకమ్మ**





**తొలి అక్షరం/మరిపెడ సెప్టెంబర్ 21:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం గుండెపుడి గ్రామంలో ప్రతి ఏట జరిగినట్టే ఈసారి కూడా బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి తెలంగాణ సాంప్రదాయ వైభవానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగలో భాగంగా గ్రామంలో ఎంగిలిపూల బతుకమ్మను గ్రామ మహిళలు, ఆడబిడ్డలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. చిన్నారుల నుండి పెద్దల వరకు అందరూ రంగురంగుల చీరలు, లంగావోణీలు, సంప్రదాయ వస్త్రధారణలో మెరిసిపోతూ సాంస్కృతిక వైభవాన్ని మరింత ఉజ్వలంగా చాటిచెప్పారు. ఈ సందర్భంగా గుండెపూడి గ్రామ పెద్దలు మాట్లాడుతూ పూలతో అద్భుతంగా అలంకరించిన బతుకమ్మలను సగర్వంగా ఎత్తుకొని గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగింపుగా తీసుకెళ్లారన్నారు. పాటలు పాడుతూ, కోలాటాలు ఆడుతూ, చుట్టూ తిరుగుతూ మహిళలు పల్లె వాతావరణాన్ని పూల పరిమళాలతో, పాటల రాగాలతో, నవ్వుల హాస్యాలతో ముంచెత్తారు. ప్రతి ఇంటి వద్దనూ పూల పరిమళాలు వెదజల్లగా, ఎక్కడ చూసినా ఉత్సవ వాతావరణం నెలకొంది. బతుకమ్మ పండుగ అనేది కేవలం ఆచారం మాత్రమే కాదు, ఇది తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక,ఆడబిడ్డల ఐకమత్యానికి, సాంప్రదాయ పరిరక్షణకు బతుకమ్మ నిలువెత్తు సాక్ష్యం అని పేర్కొన్నారు. చిన్నారులు తమ చిన్న చిన్న చేతులతో బతుకమ్మను పూలతో అలంకరించడం గ్రామస్తుల హృదయాలను హత్తుకుంది.ప్రతీ ఏటా బతుకమ్మ పండుగను మరింత వైభవంగా నిర్వహించడం వలన కొత్తతరం పిల్లల్లో మన సంస్కృతి పట్ల గౌరవం పెరుగుతోంది అని ఆనందం వ్యక్తం చేశారు.మొత్తం గ్రామమంతా ఒక్క ఉత్సవకోణంగా మారి, ఎంగిలిపూలతో అలంకరించిన బతుకమ్మ చుట్టూ మహిళలు గంతులేసి పాడిన పాటలు, ఆడిన నృత్యాలు చూసిన ప్రతిఒక్కరికీ సాంప్రదాయ గర్వం కలిగేలా చేశాయన్నారు.బతుకమ్మ తెలంగాణ ఆడబిడ్డల ఆరాధన, మన సంస్కృతి సొగసు, సంప్రదాయాల మహిమకు ప్రతిబింబమని చెప్పుకోవచ్చు అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కిషన్ రెడ్డి మాజీ ఎంపిటిసి సురబోయిన ఉప్పలయ్య మాజీ ఎంపీటీసీ రంజిత చిరంజీవి కోట వెంకటరెడ్డి పాపిరెడ్డి పెద్దపులి శ్రీను సోమ గాని శ్రీను పులుసు వెంకన్న వివిధ పార్టీల నాయకులు పెద్దలు యువకులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు


# తెలంగాణ సాంస్కృతికి ప్రతిబింబం బతుకమ్మ పండుగ..

**• నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**




**తొలి అక్షరం/నకిరేకల్ సెప్టెంబర్ 21:**తెలంగాణ సాంస్కృతికి ప్రతిబింబం బతుకమ్మ పండుగ అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు, ఎంగిలి పువ్వు బతుకమ్మ పండుగ నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం వారి స్వగృహం నందు నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న.. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంఈ సందర్భంగా నియోజకవర్గ ఆడపడుచులందరికి ఎంగిలి పువ్వు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు..

# వర్షంలోను బతుకమ్మ ఆడుతున్న మహిళలు

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 21:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలోని గ్రామాల్లో వర్షం కురుస్తున్నను బతుకమ్మ పండుగ సంబరాలు చేసుకుంటున్న మహిళలు. మహిళలకు సంబంధించిన పవిత్రమైన బతుకమ్మ పండుగను వరుణాదేవుడు కరుణ చూపించకున్నను గ్రామాల్లోని మహిళలు దుర్గమాతలై పట్టువిడువకుండా బతుకమ్మ పండుగను పాటలతో చెతుల చపట్లతో ఆడుతూ పాడుతూ ఉన్నారు.పల్లెర్ల గ్రామంలో బతుకమ్మ సంబరాలలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోడిత్యాల పద్మ నరేందర్ గుప్తా నివాసం దగ్గర వర్షంలోను బతుకమ్మ ఆడుతున్న గ్రామ ఆడపడుచులు,గ్రామ ప్రజలు,ఈ కార్యక్రమంలో మహిళలు నూతన వస్త్రాలంకరణలతో తిరోక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

**- డి నాగరాజు రామన్నపేట ఎస్సై**




**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 21:**తేది 21.09.2025 రోజు మధ్యాహ్నం సమయం లో పల్లివాడ గ్రామా శివారులో ఉన్న మూసి వాగు నుండి ఇసుకను అక్రమంగా తరిలిస్తున్నరని నమ్మదగిన సమాచారం రాగా అట్టి సమాచారం మేరకు రామన్నపేట పోలీసువారు గస్తీ నిర్వహించగా పల్లివాడ గ్రామా శివారులో నాలుగు ఇసుక లోడు తో ఉన్న ట్రాక్టర్ రావడం తో అట్టి ట్రాక్టర్ లను పట్టుబడి చేసి అనుమతుల గురించి అడుగగా వారి దగ్గర ఎటువంటి అనుమతులు లేవని చెప్పగా వారి వివరాలు తెలుసుకొనగా వారు పల్లివాడ గ్రామానికి సంకబుడ్డి నరేష్ తండ్రి శ్రీశైలం, బైకాని ఉదయ్ కిరణ్ తండ్రి నాగమల్లయ్య, సల్ల జానీ తండ్రి సీతారాములు మరియు కల్లూరి నరసింహ తండ్రి మల్లయ్య అని తెలిసినది తరువాత పొలిసు స్టేషన్ కు అట్టి ట్రాక్టర్ లను తీసుకోని వచ్చి చట్ట ప్రకారం చర్యల గురించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయడమైనది. ఏవరైన ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా మూసి వాగు నుండి ఇసుకను తరలిస్తే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని రామన్నపేట ఎస్సై డి నాగరాజు పత్రికా ప్రకటనలో తెలిపినారు



# బతుకమ్మ పండుగ ఆడపడుచులకు గొప్ప వరం

**ఎంగిలిపువ్వు బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్**





**తొలి అక్షరం/నకిరేకల్ సెప్టెంబర్ 21:**నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలోని ఎంగిలిపువ్వు బతుకమ్మ వేడుకల్లో పాల్గొని నకిరేకల్ నియోజకవర్గం రామన్నపేట చిట్యాల నార్కట్పల్లి కట్టంగూర్ నకిరేకల్ కేతపల్లి మండలాల అన్ని వర్గాల నా అక్క చెల్లెలు అందరికీ ఎంగిలిపువ్వు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎంగిలిపువ్వు బతుకమ్మ పండుగ నుండి సద్దుల బతుకమ్మ పండుగ వరకు (9) తొమ్మిది రోజు అత్యంత వైభవంగా అక్కలు చెల్లెళ్లు అందరూ సంతోషంగా జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఆడపడుచులందరికీ శుభాకాంక్షలు తెలియజేసినదైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి

# జర్నలిస్టు రఘునందన్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 21:** కేశంపేట మండలం సాక్షి జర్నలిస్టు రఘునందన్ ను మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పరామర్శించారు. ఆదివారం రోజున షాద్ నగర్‌లో గల జర్నలిస్ట్ రఘు నివాసానికి వచ్చిన మాజీ ఎమ్మెల్యే ప్రమాదా నికి కారణమైన విషయాలను అడిగి తెలుసుకున్నారు. గాయాల బారి నుండి త్వరగా కోలుకొని తన వృత్తిలో కొనసాగాలని ఆకాంక్షించారు. రోడ్డు ప్రయాణాల్లో వాహనదారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వారి వెంట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నటరాజ్, మాజీ కౌన్సిలర్ ఈశ్వర్ రాజు, నాయకులు రఘుపతి రెడ్డి, జమాల్ ఖాన్, శివాజీ నాయక్, రాఘవేందర్, మధు, వెంకటేష్, భాస్కర్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా బతుకమ్మ సంబరాలు







**తొలి అక్షరం/భువనగిరి సెప్టెంబర్ 21:** జిల్లాలోని వివిధ గ్రామాల్లో మండల కేంద్రాల్లో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగినవి వివిధ దేశాల్లో అమెరికా ఆస్ట్రేలియాలో కొత్తూరు శ్రీదేవి ( రేడియో జాకి) ఆడపడుచులు బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకున్నారు

# 23న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి సీతక్క

**లోటుపాట్లు జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం**




**తొలి అక్షరం/ములుగు సెప్టెంబర్ 21:** ములుగు జిల్లా ఎస్ ఎస్ తాడ్వాయి మండలం లోని మేడారం సమ్మక్క సారలమ్మ దేవాలయం ను మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సందర్శించనున్న నేపద్యం లో చేపట్టవలసిన ఏర్పాట్ల ను రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్,ఎస్పి షభరిష్ లతో కలిసి పరిశీలించారు. సమ్మక్క సారలమ్మ దేవాలయం, కమాండ్ కంట్రోల్ రూమ్ తో పాటు పరిసర ప్రాంతాలను వీక్షించి ఏర్పాట్లను పకడ్బందిగా చేయాలని అధికారులను సూచించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూఈ నెల 23 న మేడారంకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రానున్నారని, ఛాపర్ ద్వారా మేడారం చేరుకుంటారని, సమ్మక్క సారలమ్మ తల్లుల దర్శనం, మేడారం మహా జాతరకు సంబంధించిన పనులను శంకుస్థాపన, అధికారులు, పూజారులతో సమీక్ష సమావేశం, ప్రెస్ మీట్ అనంతరం గుడి పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన, సమ్మక్క సారలమ్మ అభివృద్ధిపై డిజైన్లను విడుదల చేయనున్నరని వివరించారు. సమ్మక్క సారలమ్మ దేవతల పై ముఖ్య మంత్రి గారికి అపార నమ్మకం ఉన్నదని, మేడారం కు ముఖ్య మంత్రి రావడం చాలా సంతోషకరమని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి లోటుపాట్లు జరగకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి జిల్లా అధికారులకుపలు సూచనలు చేశారు. ఈ పర్యటనకు జిల్లా అధికార యంత్రాంగం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఎస్ పి శబరిష్ ల ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు.అంతకు ముందు మేడారం ఐటీడీఏ సమావేశ మందిరంలో మంత్రి సీతక్క రాష్ట్ర ముఖ్య మంత్రి గారి పర్యటన సందర్భంగా ఏర్పాట్ల పై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి, అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్డీఓ వెంకటేష్, పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గరావు, ఈ ఓ వీరస్వామి, ఏ పి ఓ వసంత రావు, ఇంజనీరింగ్ శాఖల అధికారులు, జిల్లా అధికారులు, మండల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తల్లిదండ్రుల విగ్రహ ఆవిష్కరణ

**మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ నివాసంలో మీడియా సమావేశం**

**హాజరైన ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**

**పాల్గొన్న మాజీ మంత్రులు,మాజీ శాసనసభ్యులు**




**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 21:** మాజీ మంత్రివర్యులు వి.శ్రీనివాస్ గౌడ్ తల్లిదండ్రులైన తొలితరం తెలంగాణ ఉద్యమకారుడు,విశ్రాంత ప్రధానో పాధ్యులు వి.నారాయణ గౌడ్,వి.శాంతమ్మ గార్ల విగ్రహఆవిష్కరణ కార్యక్రమం మహబూబ్ నగర్ లోని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ నివాసంలో బీఆర్ఎస్ నాయకుల,కార్యకర్తల సమక్షంలో శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా ఆవిష్కరణ జరిగింది. అనంతరం వారి నివాసంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి లక్ష్మారెడ్డి,ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,మాజీ శాసనసభ్యులు ఆల వెంకటేశ్వరెడ్డి, అంజయ్య యాదవ్, రాంమోహన్ రెడ్డి,నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుడు నక్కల వెంకటేష్ గౌడ్ జన్మదిన వేడుకలు

**జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**

**షాద్ నగర్ పట్టణ మాజీ కౌన్సిలర్‌లు, బిఆర్ఎస్ నాయకులు**





**తొలి అక్షరం/షాద్ నగర్,సెప్టెంబర్ 21:** తెలంగాణ ఉద్యమకారుడు షాద్ నగర్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నక్కల వెంకటేష్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.షాద్ నగర్ పట్టణంలోని యల్.ఎన్ కాలనీలోని నక్కల వెంకటేష్ గౌడ్ జన్మదిన సందర్భంగా వారి నివాసంలో ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకలకు హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.ఉద్యమకారుడు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నక్కల వెంకటేష్ గౌడ్ గారు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని రానున్న రోజుల్లో రాజకీయంగా ఉన్నత పదవులు అధిరోహించాలని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఆకాంక్షించారు.ఎమ్మెల్సీ నవీన్ రెడ్డితో పాటుమాజీ కౌన్సిలర్స్ మీనా నందీశ్వర్, మాధురి నందకిషోర్,ఈశ్వర్ రాజు,కానుగ అనంతయ్య,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రఘునాథ్ యాదవ్,తెలంగాణ రాష్ట్ర కార్మిక సంక్షేమ సంఘం కన్వీనర్ పినపాక ప్రభాకర్,మాజీ సర్పంచ్ పల్లె శ్రీనివాస్ రెడ్డి,బీఆర్ఎస్ నాయకులు,శ్రీకాంత్ గౌడ్,దినేష్ సాగర్,జయంత్ రెడ్డి,నక్కల అజయ్, సంతోష్ యాదవ్,రఘు నందన్ రెడ్డి వెంకట్ రెడ్డి,మధు,సుధీర్, గోపాల్ గౌడ్,నరేష్,అశోక్ తదితరులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# మానవత్వం చాటిన గిరిజన నేత చందు నాయక్

**నిరుపేద వైద్య విద్యార్థి వంశీకృష్ణకు ఆర్థిక అండ**

**ప్రతి సంవత్సరం 25,000 ఫీజు భారం భుజాన వేసుకున్న బిఆర్ఎస్ గిరిజన యువనేత**



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 21:** మనసుంటే మార్గం ఉంటుంది. పేదలను ఆదుకోవడానికి నిలువెల్ల హృదయం కావాలి" అన్న వాక్యానికి జీవం పోసిన వ్యక్తిగా బిఆర్ఎస్ గిరిజన యువ నాయకుడు చందు నాయక్ నిలిచారు. వైద్య విద్యను అభ్యసిస్తున్న నిరుపేద విద్యార్థి వంశీకృష్ణకు చందు నాయక్ ఆర్థిక అండగా నిలిచారు.ఈ సందర్భంగా ఆయన ప్రస్తుతం ?11,000 తక్షణ ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు ప్రకటించారు. అంతేకాక, మిగతా మూడు సంవత్సరాల పాటు ప్రతి సంవత్సరం రూ.25,000 ఫీజును స్వయంగా భరించనున్నట్లు ప్రకటించడం విశేషం.**మా గురువు సేవాస్ఫూర్తితో ముందడుగు** తన గురువు, మాజీ ఎంపీపీ వై. రవీందర్ యాదవ్ ప్రేరణతోనే ఈ సేవా కార్యక్రమానికి ముందుకొచ్చానని చందు నాయక్ వెల్లడించారు.సరస్వతి పుత్రులు పేదలు కారు. అలాంటి విద్యార్థులకు సమాజం అండగా నిలవాలి. వంశీకృష్ణ చదువు పూర్తయ్యే వరకు నా వంతు సాయం ఉంటూనే ఉంటుందని గర్వంగా ప్రకటించారు.ప్రతిభకు పేదరికం అడ్డంకి కాదు.సహృదయం ఉన్న చేతులు ముందుకొస్తే కలలు సాకారమవుతాయని చందు నాయక్ ఉదాహరణ చాటిచెప్పారు

# పచ్చని రైతు పొలాలలో రీజినల్ రింగ్ రోడ్డు వద్దు మార్కింగ్ మార్చాలి: సిపిఎం పార్టీ డిమాండ్





**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 21:** ఫరూక్ నగర్ మండలంలోని అయ్యవారిపల్లి చించోడు భీమారం ఉప్పరి గడ్డ తండా లో త్రిబుల్ ఆర్ రీజినల్ రింగ్ రోడ్ వస్తున్న నేపథ్యంలో సిపిఎం పార్టీ నాయకులు ఆదివారం నాడు అయ్యవారిపల్లి త్రిబుల్ ఆర్ రీజినల్ రోడ్డు వస్తున్న ప్రదేశాన్ని రైతులతో కలిసి సందర్శించారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి ఎన్ రాజు కార్యదర్శివర్గ సభ్యులు శ్రీను నాయక్ మాట్లాడుతూ గ్రామంలోని వ్యవసాయ పొలాల మీదుగా నిర్మించతల పెట్టిన రీజినల్ రింగ్ రోడ్డు మార్కింగ్ ను మార్చాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సిపిఎం పార్టీ షాద్నగర్ కమిటీ తరఫున సంపూర్ణ మద్దతు ఉంటుందని రైతులు ఆధర్య పడొద్దు అని అండగా ఉంటామని అన్నారు గతంలో చేసిన మార్పింగ్ ప్రకారమే రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని వారు అన్నారు గతంలో 472 సర్వే నంబర్లు సర్వే జరిగింది పాత పద్ధతి ప్రకారం అయితే ఎవరికి ఎలాంటి ఇబ్బంది ఉండదు అదికాకుండా ప్రస్తుతం కొత్తగా సర్వే నంబర్ 486. నుంచి.499. వరకు మరియు 504..689 వరకు మొత్తం 37 సర్వే నంబర్లు రీజినల్ రింగ్ రోడ్డు వేస్తామని చెప్పడం సరైనది కాదన్నారు , కానీ నేడు వ్యవసాయ పొలాల మీదుగా రహ దారి నిర్మాణం చేపట్టాలని సర్వే నంబర్లను ఎంపిక చేయడం సరికాదన్నారు. గ్రామంలో మొత్తం చిన్న సన్నకారు రైతులే ఎక్కువమంది ఉన్నారని, 300 మంది రైతులు రోడ్డున పడే అవకాశం ఉంది కాబట్టి ఇట్టి మార్ఫింగ్ పాత పద్ధతి ప్రకారం చేసి రైతులకు అన్యాయం జరగకుండా చేయాలి 300 ఎకరాల భూమి రీజినల్ రింగ్ రోడ్ ద్వారా రైతులు కోల్పోతున్నారు ఎకరాల భూమిని విత్తనాలు ద్వారా రైతులు భూమిని ఒకరికి ఒక ఎకరం భూమి కూడా లేదని, అలాంటప్పుడు గ్రామం మీదుగా రహదారిని ఎలా వేస్తారని ప్రశ్నించారు. షాద్నగర్ నియోజకవర్గం పరిధిలోని . ఫరూక్నగర్ భీమారం చించోడు అయ్యవారిపల్లి ఉప్పరిగడ్డ కేశంపేట్ మండలంలో తొమ్మిది రేకుల నిర్ధావెల్లి కొందుర్గు మండలంలో చెరుకుపల్లి వనంపల్లి తుంపల్లి ఆగిరాల తంగళ్ళపల్లి గంగన్నగూడ. గ్రామాలలో RRR పాత అలైన్మెంట్ ప్రకారం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదేవిధంగా ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెంటనే మార్పు చేయాలని కోరారు. ఇట్టి సమస్యలను వెంటనే ఉన్నత అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేనిచో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఈ చిన్న సన్న కారుల రైతులకు అన్యాయం జరిగితే ఊరుకోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు సుదర్శన్ రెడ్డి . వెంకటయ్య. చంద్రకాంత్. రజనీకాంత్. ఎం సత్యం. పి సాయన్న. పూజారి సత్తయ్య శ్రీధర్ నాయక్. సూర్య నాయక్,భాస్కర్ నాయక్ ,శ్రీకాంత్, యాదయ్య, హరీష్,వెంకటయ్య, మాధవి, నవీన్,శివ,నర్సింలు, కృష్ణ, సాయన్న, జ్యోతి, బాబు,గోపాల్, నరేష్,శివయ్య, సత్యం,శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.


# మైదాన ప్రాంతంలో గల తండాలను అభివృద్ధి చేయండి

**సేవాలాల్ సేన అధ్వర్యంలో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి వినతి పత్రం అందజేత**



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 21:** మైదాన ప్రాంతం లో గల తండాలను అభివృద్ధి చేయాలనీ సేవాలాల్ సేన మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు ప్రేమ్ కుమార్ నాయక్ అధ్యర్యంలో సేవాలాల్ సేన రాష్ట్ర నాయకులు అజయ్ నాయక్, కొర్ర శ్రీను,రాజ్ కుమార్ మరియు మైదాన ప్రాంత రాష్ట్ర ఇన్చార్జి రఘురాం రాథోడ్ లతో కలిసి జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి కి మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నోఏళ్లుగా ప్రభుత్వాలు మారిన మైదాన ప్రాంతం లో గల తండాలను ఎవరు పట్టించుకోవట్లేదని ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తాండల పరిస్థితులు ఉన్నాయని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం దీనిపై చొరవ చూపి మైదాన ప్రాంతం లో గల తండాలను అభివృద్ధి చేయాలనీ కోరారు మరియు లంబడీలను ఎస్టీ కోటాలో నుండి తొలిగించు ప్రయత్నం ప్రభుత్వం మానుకోవాలనీ దీనిని ప్రభుత్వానికి తెలియజేయాలనీ అన్నారు.దీనికి ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సానుకూలంగా స్పందించి దీనిని ప్రభుత్వ దృష్టి కి తీసుకెళ్లి తాండలా అభివృద్ధి కొరకు కృషి చేస్తానని తెలిపారు.

# సూరత్‌లో ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు









**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి సూరత్(పి. సైదులు), సెప్టెంబర్21:** తెలంగాణ సంస్కృతికి ప్రతీక, పూల పండుగ బతుకమ్మ వేడుకలు సూరత్‌లో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఎంగిలిపూల బతుకమ్మతో మొదలైన ఈ తొమ్మిది రోజుల సంబరాల్లో భాగంగా, నగరంలోని తెలుగు ప్రజలు అధిక సంఖ్యలో నివసించే ప్రాంతాలు పూల శోభతో కళకళలాడాయి. సుమన్ సిద్ధి, మార్కండేయ మందిర్ ప్రతాప్ నగర్, సుడా సహకార్, సహజానంద్ సొసైటీ, సుమన్ గంగ, ఏక్తా నగర్, సుమన్ సాగర్ వంటి పలు ఏరియాలలో తెలుగు సమాజం ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. మహిళలు, యువతులు, చిన్నారులు సంప్రదాయ వస్త్రాలు ధరించి, తీరొక్క పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలతో వేడుక ప్రాంగణాలకు తరలివచ్చారు. **ఎంగిలిపూల బతుకమ్మ విశిష్టత:** తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగలో మొదటి రోజును “ఎంగిలిపూల బతుకమ్మ”గా జరుపుకుంటారు. మహాలయ అమావాస్య రోజున ప్రారంభమయ్యే ఈ వేడుకకు ఒక ప్రత్యేకత ఉంది. ఈ రోజున నువ్వులు, బియ్యప్పిండి లేదా నూకలతో చేసిన నైవేద్యాన్ని గౌరమ్మకు సమర్పిస్తారు. పితృదేవతలకు తర్పణాలు విడిచిన అనంతరం బతుకమ్మను పేర్చడం ఆనవాయితీగా వస్తోంది. ప్రకృతిలో లభించే తంగేడు, గునుగు, చామంతి, బంతి వంటి పూలతో మహిళలు బతుకమ్మలను సుందరంగా పేరుస్తారు. **ఆటపాటలతో మారుమోగిన ప్రాంగణాలు:** సాయంత్రం వేళ, అందంగా అలంకరించిన బతుకమ్మలను మధ్యలో ఉంచి, మహిళలు వాటి చుట్టూ తిరుగుతూ బతుకమ్మ పాటలు పాడి, కోలాటాలు ఆడుతూ సందడి చేశారు. “ఒక్కేసి పువ్వేసి చందమామ” వంటి సంప్రదాయ పాటలతో ఆయా ప్రాంతాలు మారుమోగాయి. చిన్నారుల నృత్యాలు, యువతుల కోలాటాలు వేడుకలకు మరింత శోభను తెచ్చాయి. అనంతరం, మహిళలు బతుకమ్మలను ఊరేగింపుగా తీసుకెళ్లి సమీపంలోని జలవనరులలో నిమజ్జనం చేశారు. తమ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలనే తపనతో సూరత్‌లోని తెలుగువారు ఏటా బతుకమ్మ పండుగను ఎంతో భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా జరుపుకుంటారు. ఈ వేడుకలు వారి మధ్య ఐకమత్యాన్ని, సాంస్కృతిక బంధాన్ని మరింత బలోపేతం చేస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు. రాబోయే తొమ్మిది రోజుల పాటు నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఈ సంబరాలు వైభవంగా కొనసాగనున్నాయి.





## నీర్నంల గ్రామంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 21:** రామన్నపేట మండలం నీర్నంల గ్రామంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు జరిగినవి ఆడపడుచులందరూ తమఇష్ట దైవమైన గౌరమ్మ తల్లిని పూజిస్తూ బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు

## వీరనారి ఐలమ్మ జయంతి ఉత్సవాలను గ్రామ గ్రామాన నిర్వహించాలి

### - రజక వృత్తిదారుల సంఘం



**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 21:** సెప్టెంబర్ 26న వీరనారి చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలలో మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని రజక వృత్తిదారుల సంఘం నాయకులు తెలిపారు. మండల అధ్యక్షుడు కొండూరు శంకర్ అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఆవనగంటి స్వామి, మండల గౌరవ అధ్యక్షుడు బొడ్డుపల్లి లింగయ్య మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ గొప్పతనం నేటి తరానికి తెలిసే విధంగా ప్రతి గ్రామంలో జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని. ప్రతి గ్రామంలో రజక సొసైటీ కమిటీలను నిర్మాణం చేసుకొని హక్కుల సాధన కోసం సంఘటితంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రజకుడు సంఘం జిల్లా కమిటీ సభ్యులు పొన్న ఉప్పలయ్య, అక్కెనపల్లి లింగయ్య, నడిగిటి పాండు, నడికోటి రమేష్, యాదయ్య,అక్కెనపల్లి, ఆవనగంటి రవి, దవనూరి మల్లేష్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా గొరిగె సోములు ఎన్నిక





**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 21:** భవన నిర్మాణ కార్మిక సంఘం (సీఐటీయు) జిల్లా నూతన ప్రధాన కార్యదర్శిగా రామన్నపేట పట్టణానికి చెందిన గొరిగే సోములు ఎన్నిక కావడం జరిగింది. ఇటీవల చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం(సీఐటీయు) జిల్లా నాలుగవ మహాసభలో 31 మందితో నూతన జిల్లా కమిటీ ఎన్నుకోవడం జరిగింది. జిల్లా నూతన అధ్యక్షుడిగా చీమకండ్ల శ్రీరాములు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా గోరిగె సోములు,జిల్లా ఉపాధ్యక్షులుగా కోట సంధ్యారాణి,కొంగరి మారయ్య, కలకుంట్ల శివకుమార్,వంగాల మారయ్య, ఎస్ కే శీను, సహాయ కార్యదర్శులుగా కూరెళ్ళ నరసింహ, తూటి వెంకటేశ్వర్లు,చుక్క రామచంద్రు, నేర్ల మైసయ్య, కోశాధికారిగా రాధారపు మల్లేష్ తో పాటు తదితర జిల్లా కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గొరిగె సోములు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సంఘటిత ఉద్యమాలు నిర్వహించి ముందుకు పోతానని కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు జిల్లా ప్రతినిధి బృందానికి ధన్యవాదాలు తెలిపారు. ఈనెల 23న సంక్షేమ బోర్డులో ఉన్న క్లైమ్ ఉన్న ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్ప వద్దని భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగే మహా ధర్నాకు భవన నిర్మాణ కార్మికులు జిల్లా వ్యాప్తంగా అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు.

## ఎంగిలిపూల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య







**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 21:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని శ్రీరామ్ నగర్,యాదగిరిపల్లి, వైకుంఠ ద్వారం,గుండ్ల పల్లి, గాంధీనగర్ పలు కాలనీలలో బతుకమ్మ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మరియు బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత పాల్గొన్నారు.కాలనీలలో పేర్చిన బతుకమ్మలను చూసి ఆనందం వ్యక్తం చేశారు. మహిళలందరికీ మరోసారి ఎంగిలిపూల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తీరొక్క పువ్వులతో రోజు ఒక్క అలంకారంతో పూలనే దేవతలుగా కొలిచే బతుకమ్మ పండుగ సందర్భంగా వేడుకల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అక్కచెల్లెళ్లకు నా ఆలేరు ఆడబిడ్డలు అందరికీ మరోసారి బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఇయ్యాలటీ ఎంగిలిపూల బతుకమ్మ నుండి మొదలు సద్దుల బతుకమ్మ వరకు తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతికైన బతుకమ్మ పండుగను మహిళలు ఆడపడుచులందరూ ఘనంగా నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.

## 23న మా నాన్న విగ్రహావిష్కరణకు అందరూ రండి...

### స్నేహయూత్ అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, నూకల అభినవరెడ్డి



**తొలి అక్షరం/మహబూబాబాద్ సెప్టెంబర్ 21:** మరిపెడ మండలం ఈనెల 23వ తారీకున పురుషోత్తమాయ గూడెం స్టేజ్ సమీపంలో ఎన్ హెచ్ 365 జాతీయ రహదారి పక్కనే ఉన్న ఏరువాక వ్యవసాయ క్షేత్రంలో దివంగత ప్రజానాయకుడు, స్నేహయూత్ వ్యవస్థాపక అధ్యక్షుడు, మా..నాన్న నూకల నరేష్ రెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది మాజీయంపి ఆర్ సురేందర్ రెడ్డి చేతుల మీదుగా విగ్రహావిష్కరణ చేయడం జరుగుతుంది.నూకల నరేష్ రెడ్డి అభిమానులు, అనుచరులు, వారితో స్నేహం చేసిన వివిధ రాజకీయ పక్షాలనాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఆదరించిన ప్రజలు ప్రతిఒక్కరూ హాజరుకావాల్సిం దిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నూకల అభినవరెడ్డి హృదయపూర్వకంగా కోరడం జరుగుతుంది.మీ అందరి ఆశీస్సులతో, అభిమానంతో, పెద్దల ప్రోత్సాహంతో, నాన్న వెంట నడిచిన, నిలిచిన, వారందరి సూచనలతో మీరు అభిమానించే ప్రజానేత నరేష్ రెడ్డి రాజకీయ వారసుడిగా మీ తోనే ఉంటాను. ప్రజలకు సేవ చేస్తానని తెలిపారు.

## గొప్ప గాంధేయవాది కొండా లక్ష్మణ్ బాపూజీ: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





**తొలి అక్షరం/సంగారెడ్డి , సెప్టెంబర్ 21:** తొలి మలి దశ ప్రత్యేక తెలంగాణ కోసం పోరాటం చేసిన గొప్ప గాంధేయవాది కొండా లక్ష్మణ్ బాపూజీ అని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కొనియాడారు. కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా పటాన్చెరు పట్టణంలోని బాపూజీ కాంస్య విగ్రహానికి ఎమ్మెల్యే జిఎంఆర్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మూడు తరాలపాటు అలుపెరగని పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అన్నారు. జాతికి వారు చేసిన సేవలను భవిష్యత్తు తరాలకు అందించాలన్న సమున్నత లక్ష్యంతో పటాన్చెరులో ఆయన కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసిన అదృష్టం తనకు దక్కిందన్నారు. బాపూజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

## శుభాకాంక్షలు తెలియచేసిన కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్..

**తొలి అక్షరం/కరీంనగర్, సెప్టెంబర్ 21:** అమెరికా పర్యటన ముగించుకుని కరీంనగర్ కి విచ్చేసిన నగర బి.ఆర్.ఎస్.పార్టీ అధ్యక్షులు చల్ల హరిశంకర్ ని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియచేసిన మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ , సుడా మాజీ డైరెక్టర్ రవి వర్మ నేతి తదితరులు పాల్గొన్నారు.

# ఏంటి 'ఘాటీ'కి అనుష్క ఫస్ట్ ఛాయిస్ కాదా





చాలా గ్యాప్ తర్వాత టాలీవుడ్ స్టార్ హీరోయిన్ అనుష్క నటించిన సినిమా ఘాటి. వేదం లాంటి సూపర్ హిట్ తర్వాత అనుష్కా శెట్టి- క్రిష్ జాగర్ల మూడి కాంబినేషన్ లో తెరకెక్కిన రెండో సినిమా ఇది. అలాగే విక్రమ్ ప్రభు, రమ్య కృష్ణన్, జగపతి బ్బా, జిషు సేన్ గుప్తా, రవీంద్ర విజయ్ తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్ పై రాజీవ్ రెడ్డి, సాయి బాబు జాగర్లమూడి ఘాటీ సినిమాను నిర్మించారు. నాగవెల్లి విద్యాసాగర్ స్వరాలు సమకూర్చారు. గంజాయి స్మగ్లింగ్ నేపథ్యంలో తెరకెక్కిన ఈ యాక్షన్ థ్రిల్లర్ మూవీ రిలీజ్ కు ముందే భారీ అంచనాలే ఉన్నాయి. టీజర్, ట్రైలర్, సాంగ్స్ తెలుగు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. అయితే తీరా థియేటర్ల లో విడుదలయ్యాక మాత్రం ఆడియెన్స్ ను తీవ్రంగా నిరాశపర్చింది ఘాటీ సినిమా. ఉపాధ్యాయుల దినోత్సవం కానుకగా సెప్టెంబర్ 05న విడుదలైన ఈ సినిమా డిజాస్టర్ గా నిలిచింది. దీనికి తోడు పుష్ప సినిమాతో పోలికలు ఉండడంతో ఈ మూవీపై జనాలు ఎక్కువగా ఇంట్రెస్ట్ చూపించలేదు. దీంతో ఘాటీ సినిమా త్వరగానే థియేటర్లలో నుంచి వెళ్లిపోయింది. నిర్మాతలకు కూడా భారీగానే నష్టాలు వచ్చినట్లు తెలిసింది. కాగా ఈ సినిమా రిజల్ట్ తో అనుష్క కూడా పూర్తిగా నిరాశ చెందింది. అందుకే మూవీ రిలీజయ్యాక సోషల్ మీడియాకు గుడ్ బై చెబుతున్నట్లు ప్రకటించింది.అయితే ఘాటీ సినిమాకు అనుష్క ఫస్ట్ ఛాయిస్ కాదట. నిజానికి క్రిష్ ఈ సినిమాను అనుష్కతో చేయాలని మొదట అనుకోలేదట. ఈ సినిమాను ముందుగా లేడీ సూపర్ స్టార్ నయనతారతో చేయాలనుకున్నారట. ఆమె ఇంటికి వెళ్లి స్టోరీ కూడా వినిపించారట. అయితే ఆ స్టోరీ విన్న నయనతార పెద్దగా ఆసక్తి చూపించలేదట. సినిమాలో వయలెంట్ కంటెంట్ ఎక్కువగా ఉండడం, పైగా అప్పటికే తన సినిమా డైరీ ఫుల్ కావడంతో ఘాటీ సినిమా చేయలేనని చెప్పేసిందట. దీంతో క్రిష్ అనుష్కను సంప్రదించారట. అప్పటికే తనకు వేదం లాంటి సూపర్ హిట్ సినిమా ఇచ్చిన డైరెక్టర్ కావడంతో స్వీటీ వెంటనే ఘాటీ మూవీకి ఓకే చెప్పేసిందట. కాగా ఘాటీ సినిమా రిలీజ్‌కు ముందే సోషల్ మీడియాలో విపరీతంగా హైప్ వచ్చింది. అయినా సరే సినిమాకు అనుకున్నంత రెస్పాన్స్ రాలేదు.

# పవన్ కళ్యాణ్ 'ఓజీ' మానియా విడుదలకు ముందే సంచలనాలు






పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న చిత్రం 'ఓజీ'చిత్రం కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్ సినిమా దసరా కానుకగా ఈ నెల 25న థియేటర్లలో విడుదల కానుంది. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై డీవీవీ దానయ్య ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మించారు. ఇప్పటికే 'ఓజీ' సినిమా సెన్సార్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. సినిమా పూర్తిగా ఆకట్టుకునేలా ఉందని సమాచారం. సెన్సార్ బోర్డు %ఖ/ూ% సర్టిఫికెట్ జారీ చేసింది. ఇది కుటుంబ ప్రేక్షకులు కూడా ఆస్వాదించగల సినిమాగా ఉంటుందని తెలుస్తుంది.ఓవర్సీస్‌లో సినిమా హవా మొదలైంది. ముఖ్యంగా నార్త్ అమెరికాలో ఈ చిత్రం ప్రీమియర్ షోలు ఇప్పటికే 2 మిలియన్ మార్క్ దాటి అడ్వాన్స్ బుకింగ్స్ నమోదు చేశాయి. మేకర్స్ విడుదల చేసిన పోస్టర్ ప్రకారం, ఇది ట్రైలర్ విడుదల కాకముందే సాధించిన ఫీట్ కావడం గమనార్హం. ట్రైలర్ రాగానే ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశముందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. 'ఓజీ' మరో అరుదైన రికార్డు సాధించింది. ప్రముఖ టిక్కెట్ బుకింగ్ ప్లాట్‌ఫారమ్ అయిన యాప్, సీట్ మ్యాప్ లో ప్రతి సీటుపై అనే ట్యాగ్ కనిపించేలా డిజైన్ చేయడం సినిమాకు ఓ ప్రత్యేక గుర్తింపుగా మారింది. తెలుగు సినిమాల్లో ఇలా మొదటిసారి జరగడం విశేషం.ఈ విషయాన్ని డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ అధికారికంగా వెల్లడించింది. "అమలాపురం నుంచి అమెరికా వరకూ మోత మోగిపోతోంది" అంటూ వారు పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాల్లోనూ 'ఓజీ' బుకింగ్స్ ప్రారంభమయ్యాయి. ప్రసాద్ ఐమ్యాక్స్ సంస్థ తమ వెబ్‌సైట్లో బుకింగ్స్ ఓపెన్ చేయగా, బుక్ మై షో, యాప్‌లలో మాత్రం ఇంకా ప్రారంభం కాలేదు. దీంతో ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు. అయినా కూడా మొదటి రోజు ఫుల్ హౌస్ షోలు ఖాయంగా కనిపిస్తున్నాయి. విడుదలకు ఇంకా నాలుగు రోజులు మాత్రమే సమయం ఉండగా, 'ఓజీ' ఇప్పటికే ట్రేడ్ వర్గాల్లో హాట్ టాపిక్ అయింది. తొలిరోజే 100 కోట్ల మార్క్‌ను దాటేసేలా ఉందని అంచనాలు ఉన్నాయి. గతంలో 'హరిహర వీరమల్లు'తో నిరాశపరిచిన పవన్ కళ్యాణ్, ఈసారి 'ఓజీ'తో ఫ్యాన్స్ ఆశలకి అవధులు లేకుండా చేస్తాడని ట్రేడ్ పండితులు భావిస్తున్నారు.

# బాలీవుడ్‌లో రష్మికకు మరో బంపరాఫర్



పాన్ ఇండియా బ్యూటీ రష్మిక మందన్న క్రేజ్ అమాంతం పెరిగిపోతోంది. దక్షిణాదితో పాటు బాలీవుడ్ లోనూ ఈ అమ్మడికి వరుసగా అవకాశాలు దక్కుతున్నాయి. తాజాగా ఈ నేషనల్ క్రష్ ప్రియాంక చోప్రా స్థానానికే ఎసరు పెట్టిందని బాలీవుడ్ లో రూమర్లు గట్టిగా వినిపిస్తున్నాయి. ఇది ఆశ్చర్యంగా అనిపించవచ్చు కానీ ఇది నిజం. ఇప్పటివరకు 'క్రిష్' సిరీస్ లో తెరకెక్కిన సినిమాల్లో గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రానే హీరోయిన్ గా నటించింది. అయితే ఇప్పుడు 'క్రిష్ 4' చిత్రంలో ప్రియాంక స్థానాన్ని రష్మిక భర్తీ చేయనుందని సమాచారం. 'క్రిష్ 4' చిత్రానికి సంబంధించిన స్క్రిప్ట్ పనులు చకా చకా జరుగుతున్నాయి. దీనితో పాటు, నటీనటుల ఎంపిక కూడా ఓ కొలిక్కి వచ్చేసింది. ప్రియాంక చోప్రా ప్రస్తుతం హాలీవుడ్‌లో స్థిరపడింది. ప్రస్తుతానికి ఆమె హిందీ సినిమాలు చేసే అవకాశం లేదు. దీంతో క్రిష్ 4లో ఇతర నటీమణులను ఎంపిక చేసుకోవడం టీమ్‌కు అనివార్యం. ఈ సమయంలో దర్శక నిర్మాతల కళ్లు రష్మిక మందన్నపై పడ్డాయి'క్రిష్ 4' సినిమాలో హృతిక్ రోషన్ హీరో. అంతేకాదు దర్శకత్వం కూడా తన వహిస్తున్నాడు. ఇక రష్మిక మందన్న విషయానికి వస్తే.. ఇప్పటి వరకు అతనితో కలిసి నటించలేదు. దీంతో ఈ కొత్త జంటను చూడటానికి అభిమానులు కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. రష్మిక మందన్న 'పుష్ప,' 'పుష్ప 2', 'యానిమల్', 'ఛావ' సినిమాలతో స్టార్ హీరోయిన్ గా ఎదిగిపోయింది. సల్మాన్ ఖాన్ తో కలిసి నటించిన సికిందర్ పరాజయాం పాలైనా ఈ నేషనల్ క్రష్ క్రేజ్ కొంచెం కూడా తగ్గలేదు. ఇప్పుడీ ముద్దుగుమ్మ చేతిలో స్టార్ హీరోల సినిమాలతో పాటు లేడీ ఓరియంటెడ్ మూవీస్ ఉన్నాయి. ఇప్పుడు 'క్రిష్ 4' ఆఫర్ కూడా రష్మికకు వచ్చిందని టాక్. అయితే చిత్ర బృందం దీని గురించి ఇంకా అధికారిక ప్రకటన చేయాల్సి ఉంది.'ఇదమ్మా నీ అసలు స్వరూపం'.. రీతూ చౌదరి తొండాట.. వీడియో వైరల్‌రష్మిక ప్రస్తుతం 'థామ' అనే హిందీ సినిమాలో నటిస్తోంది. దీనితో పాటు 'కాక్టెయిల్ 2' సినిమాలో కూడా యాక్ట్ చేస్తోంది. వీటితో పాటు 'ది గర్ల్ ఫ్రెండ్' లాంటి లేడీ ఓరియంటెడ్ మూవీలోనూ లీడ్ రోల్ పోషిస్తోంది. ఇప్పుడు హృతిక్ సినిమాలో హీరోయిన్ గా ఛాన్స్ వస్తే రష్మిక కెరీర్ నెక్ట్స్ లెవెల్ కు చేరుకున్నట్లేనని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# బ్యూటీ'.. సినిమా రివ్యూ! ఎలా ఉందంటే




సెప్టెంబర్ నెలలో పెద్ద సినిమాల తాకిడి లేకపోవడంతో చిన్న సినిమాలు వరుస కట్టాయి. ఈ శుక్రవారం డైరెక్ట్, డబ్బింగ్ కలిపి నాలుగు సినిమాలు ప్రేక్షకుల ముందుక ొచ్చాయి. అందులో అంకిత్ కొయ్య నిలాఖి పాత్ర జంటగా నటించిన 'బ్యూటీ' చిత్రం ఒకటి. వీకే నరేష్ నితిన్ ప్రసన్న వాసుకి, ప్రసాద్ బెహరా, నాగేంద్ర మేడిద, తదితరులు కీలక పాత్రధారులు. మారుతీ టీం వర్క్స్, వానర స్టూడియోస్ పతాకాలపై అడిదాల విజయపాల్ రెడ్డి నిర్మించారు. జె.ఎస్.ఎస్ వర్ధన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం టీజర్, ట్రైలర్‌లతో ప్రేక్షకుల్లో ఆసక్తి రేపింది. శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ చిత్రం ప్రేక్షకుల్ని ఏ మేరకు మెప్పించిందో చూద్దాం. కథఅలేఖ్య (నీలఖి పాత్ర) మధ్య తరగతి కుటుంబానికి చెందిన అందమైన అమ్మాయి. వైజాగ్‌లో ఇంటర్ చదువుతున్న ఆమెకు అమాయకత్వం, కోపం, సంతోషం ఇలా ఏదైనా కాస్త ఎక్కువే. అలేఖ్య తండ్రి నారాయణ(నరేష్) క్యాబ్ డ్రైవర్. కూతురు అంటే పంచ ప్రాణాలు. అర్జున్ (అంకిత్ కొయ్య) పెట్ ట్రైనర్. కాలేజ్ దగ్గర అలేఖ్యతో పరిచయమవుతుంది, అది ప్రేమ వరకూ వెళ్తుంది. అంకిత్, అలేఖ్య కలిసి చేసిన ఓ తప్పు వల్ల ఇంట్లో వాళ్లకి భయపడి వైజాగ్ వదిలి 'హైదరాబాద్ పారిపోతారు. కనిపించని కూతుర్ని వెతుక్కుంటూ నారాయణ కూడా హైదరాబాద్ బయలుదేరతాడు. మరోవైపు అమ్మాయిల అసభ్యకర వీడియోలు చిత్రీకరించి బ్లాక్‌మెయిల్ చేస్తూ డబ్బు లాగుతుంటాడు రోహిత్. అతనికి హీరోకి సంబంధం ఏంటి? అసలు కథ హైదరాబాద్‌కి షిఫ్ట్ అయ్యాక ఏం జరిగింది. అలేఖ్య, అర్జున్ ప్రేమ సుఖాంతం అయిందా? లేదా అన్నది మిగతా కథ.విశ్లేషణ:ఓ మధ్య తరగతి కుటుంబం, కాస్త ఎఫెక్షన్ చూపిస్తే ప్రేమ అని నమ్మే అమ్మాయి, మాయ మాటలతో అమ్మాయిలను ట్రాప్ చేసే యువకులు.. దాని ద్వారా ఎదురైన సమస్యలతో క్రైమ్ డ్రామాగా తెరకెక్కించిన చిత్రమిది. ఫస్టాఫ్ అంతా అలేఖ్య కాలేజ్, కుటుంబం, తను ప్రేమలో పడటంతో సాగుతుంది. చిన్న పరిచయంతో అలేఖ్య, అర్జున్‌ల మధ్య బాండింగ్ ఎలా బలపడిందో సరిగ్గా చూపించలేదు. ప్రేమ మొదలైనప్పటి నుంచీ కన్నా, కన్నమ్మా అంటూ పిలుచుకోవడం ప్రేక్షకుడికి ఇబ్బంది కలిగిస్తుంది. ఈ రోజుల్లో ప్రేమికులు మధ్య జరిగేది ఇదే అయినా హీరోహీరోయిన్ పాత్రలు కొన్ని సన్నివేశాల్లో నిబ్బా %-% నిబ్బి చేష్టలుగా అనిపిస్తుంది. హీరోహీరోయిన్ మధ్య కెమిస్ట్రీ, రొమాంటిక్ సీన్స్ బాగా పండాయి. ఫస్టాఫ్ అంతా తెలిసిన కథతో సోసోగా సాగింది. (%దీముఖ్ఎ =వజఅవఒ%). ఇదంతా చూశాక కథలో ఏదో ట్విస్ట్ ఉంటుంది.. లేకపోతే ఇంత రొటీన్ కథతో దర్శకుడు ఫస్టాఫ్ మొత్తం ఎలా నడిపిస్తాడు అనిపిస్తుంది. అలాగే ఇంటర్వెల్ తర్వాత ఓ పెద్ద ట్విస్ట్. కాస్త లాజిక్‌తో ఆలోచిస్తే ఆ ట్విస్ట్ ఊహించేలాగే ఉంది. మైనర్ అమ్మాయికి డ్రైవింగ్ లైసెన్స్ ఎలా ఇచ్చారనే లాజిక్‌లు గాలికి వదిలేశారు. సెకెండాఫ్‌లో పోలీస్ ఇన్వెస్టిగేషన్ అంతా షార్ట్ అండ్ స్వీట్‌గా చెప్పకుండా సాగదీసిన భావన కలుగుతుంది. లాడ్జ్‌లో సీన్స్ అవసరం లేదనిపించింది. ఎంతో బలంగా ఉండాల్సిన క్లైమాక్స్ తేలిపోయినట్లు అనిపిస్తుంది. తన కూతురు జాడ కోసం తండ్రి పడే తపన నేపథ్యంలో సాగే సన్నివేశాల్లో నరేశ్ భావోద్వేగానికి లోనయ్యేలా చేశారు. ఎక్స్‌పోజ్ లేకపోతే సినిమాలే చూడరు అన్నట్లు తన క్యూట్‌నెస్‌తోనే అలరించిన నీలాఖితో స్కిన్ షో చేయించాల్సిన అవసరం లేదనిపించింది. నటీనటులు, సాంకేతిక నిపుణులు పనితీరుకు వస్తే.అమాయకమైన, స్వచ్ఛమైన ప్రేమను పంచే అమ్మాయిగా, మధ్యతరగతి తండ్రికి గారాల బిడ్డగా నీలఖి అద్భుతంగా నటించింది. పాత్రకు తగ్గట్టు చక్కని వేరియేషన్స్ చూపించింది. క్యూట్‌గా, బబ్లీగా కనిపిస్తూనే గ్లామర్ షోతోనూ మెప్పించింది. తెరపై ఆమె కనబర్చిన నటన చూస్తే చిన్న సినిమాలకు ప్రామిసింగ్ హీరోయిన్ దొరికిన భావన కొయ్య ఎనర్జీగా నటించాడు. అయితే కొన్ని సన్నివేశాల్లో డైరెక్ట్ షాట్స్ కాకుండా సైడ్ యాంగిల్‌లో చూపించారు. కారణమేంటో దర్శకుడికే తెలియాలి. తన గత రెండు చిత్రాల కన్నా ఈ సినిమాలో నటన పరంగా ఫర్వాలేదనిపించాడు. మధ్య తరగతి తల్లిదండ్రులుగా నరేశ్, వాసుకి పాత్రలకు వంద శాతం యాప్ట్ అయ్యారు. కూతుర్నే పంచప్రాణాలు గా భావించే తండ్రిగా సన్నివేశాలకు అనుగుణంగా భావోద్వేగాలు పండించారు నరేష్. ఆ పాత్రలో నరేష్ కాకుండా ఓ తండ్రి కనిపించారు. సిఐ 'అన్వర్'గా మలయాళ నటుడు నితిన్ ప్రసన్న పాత్రకు న్యాయం చేశారు. మురళీధర్ గౌడ్, ప్రసాద్ బెహరా, నాగేంద్రుర పరిధి మేరకు నటించారు. సినిమాను మొత్తం వైజాగ్‌లోని రియల్ లొకేషన్స్‌లోనే చిత్రీకరించారు. సాయికుమార్ దార కెమెరా పనితనం న్యాచురల్‌గా ఉంది. విజయ్ బుల్గానిన్ పాటలు, నేపథ్యం సంగీతం సినిమాను ముందుకు నడిపించింది. ఎడిటింగ్ విషయంలో కాస్త జాగ్రత్త తీసుకుని ఉంటే రన్ ఇంకా షార్ప్‌గా ఉండేది. అక్కడక్కడా సీరియల్ చూసిన భావన కలుగుతుంది. నిర్మాణ విలువలు బావున్నాయి.క్రైమ్‌తో ముడిపెట్టిన రొటీన్ ప్రేమ కథ ఇది. ఈ తరహా కథలతో చాలా సినిమాలే చూశాం. కథ పాతదే అయినా ఇప్పటి యూత్‌కి కావలసిన అంశాలతో ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా దర్శకుడు నడిపించిన తీరు బావుంది. సొసైటీలో జరుగుతున్న అంశాన్నే ఇందులో చూపించారు. మాటలు, స్క్రీన్‌ప్లే విషయంలో కాస్త జాగ్రత్త తీసుకోవలసింది. ఈ తరహా కథలు ఈ మధ్యకాలంలో ఓటీటీలో కూడా విపరీతంగా వచ్చాయి. ఈ సందర్భంలో బిగ్ స్క్రీన్‌పై ప్రేక్షకులను ఏ మేరకు ఆదరిస్తారో చూడాలి.

# ఎలిమినేషన్‌లో పెద్ద ట్విస్ట్ రెండో వారం ఊహించని కంటెస్టెంట్ బయటకు...



బిగ్?బాస్ సీజన్ 9 రెండో వారం ఎలిమినేషన్ సమయం దగ్గరపడింది. మరికొన్ని గంటల్లో మరో హౌస్మేట్ బయటకు రానున్నారు. మొత్తం 15 మందితో బిగ్?బాస్ సీజన్ 9 స్టార్ట్ అయ్యింది. అందులో 9 మంది సెలబ్రెటీస్ కాగా.. ఆరుగురు కామనర్స్ హౌస్ లోకి అడుగుపెట్టారు. మొదటి వారం కొరియోగ్రాఫర్ శ్రష్టి వర్మ ఎలిమినేట్ అయిన సంగతి తెలిసిందే. ఇక ఇప్పుడు రెండో వారం ఎలిమినేషన్ సమయం దగ్గర పడింది. తాజాగా శనివారం హోస్ట్ నాగార్జున హౌస్మేట్స్ కు గట్టిగానే క్లాస్ తీసుకున్నట్లు తెలుస్తోంది. వారం మొత్తం హౌస్మేట్స్ చేసిన మిస్టేక్స్ వీడియోస్ చూపించి మరీ ఊతికారేశారు నాగ్. ఇక ఆదివారం ఎవరు ఎలిమినేట్ కాబోతున్నారనేది ఉత్కంఠగా మారింది.రెండో వారం మొత్తం ఏడుగురు హౌస్మేట్స్ నామినేషన్ లో ఉన్నారు. భరణి, మర్యాద మనీష్, హరిత హరీష్, ప్రియా, డీమాన్ పవన్, సుమన్ శెట్టి, ఫ్లోరా షైనీ నామినేట్ అయ్యారు. అయితే ఆన్ లైన్ సమాచారం ప్రకారం వీరిలో భరణి, సుమన్ శెట్టి ఓటింగ్ లో దూసుకుపోతున్నారు. సుమన్ శెట్టి అమాయకత్వం.. నిజాయితీకి అడియన్స్ ఫిదా అవుతున్నారు. దీంతో ఓటింగ్ లో అతడు టాప్ లో దూసుకుపోతున్నారు. ఇక భరణి, డీమాన్ పవన్, ఫ్లోరా షైనీ, హరిత హరీష్ కు సైతం ఓటింగ్ పాజిటివ్ గానే వచ్చినట్లు సమాచారం.అయితే తాజాగా వినిపిస్తున్న సమాచారం ప్రకారం రెండో వారం డేంజర్ జోన్ లో ఇద్దరు కామనర్స్ ఉన్నారు. ప్రియా, మర్యాద మనీష్ ఇద్దరు డేంజర్ డోన్ లో ఉన్నారు. సోషల్ మీడియా టాక్ ప్రకారం వీరిద్దరిలో మర్యాద మనీష్ ఎలిమినేట్ అయినట్లుఇక శనివారం (సెప్టెంబర్ 21) బిగ్ బాస్ వీకెండ్ ఎపిసోడ్ ఆసక్తికరంగా జరిగింది. ముఖ్యంగా హౌస్ లో ప్రేమ పక్షులు గా మారిన రీతూ చౌదరి, డీమాన్ పవన్ లకు ఊహించని షాకిచ్చారు హోస్ట్ నాగార్జున. 'రంగు పడుద్ది' కెప్టెన్సీ టాస్క్ లో సంచాలకుడిగా రీతూ ఆటతీరును నాగ్ తప్పు పట్టారు. భరణి విషయంలో తన డెసిషన్ తప్పని వీడియోలతో సహా బయటపెట్టారు. దీంతో రీతూ పాప మొహం మాడిపోయింది. మరోవైపు డిమాన్ పవన్ కెప్టెన్సీ గెలిచిన తీరు సరైనది కాదని.. అతడి కెప్టెన్సీ రద్దు చేశారు నాగ్. మరి ఈ వీకెండ్ ప్రోగ్రామ్ ఎలా సాగనుందో.. ఎవరు హౌస్ నుంచి ఎలిమినేట్ కానున్నారో తీవ్ర ఉత్కంఠ రేపుతోంది.సమాచారం. ముందు నుంచి రెండోవారం ఎలిమినేషన్ కామనర్స్ నుంచి ఉంటుందని అంతా భావించారు. అయితే హరిత హరీష్ ఎలిమినేట్ కాబోతున్నారని టాక్ వినిపించింది. ఆ తర్వాత ప్రియా ఎలిమినేట్ అయ్యిందంటూ ప్రచారం సాగింది. కానీ చివరి క్షణంలో ఊహించని ట్విస్ట్ చోటు చేసుకుంది. రెండో వారం మర్యాద మనీష్ ఎలిమినేట్ అయినట్లు సమాచారం. అయితే ఈ విషయంపై క్లారిటీ రావాలంటే ఆదివారం ఎపిసోడ్ వరకు వెయిట్ చేయాల్సిందే.

# 600 మంది డ్యాన్సర్లతో 'అఖండ' మాస్ సాంగ్



నటసింహం నందమూరి బాలకృష్ణ, దర్శకుడు బోయపాటి శ్రీను కాంబినేషన్లో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'అఖండ 2' (తాండవం). బ్లాక్ బస్టర్ సినిమా 'అఖండ' చిత్రానికి సీక్వెల్‌గా ఈ చిత్రం రాబోతుంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ప్రయాగ్‌రాజ్‌లోని మహాకుంభమేళాలో కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరించిన చిత్ర యూనిట్ అనంతరం జార్జియాలో కూడా పలు కీలక సన్నివేశాలను చిత్రీకరించింది. అయితే తాజాగా రామోజీ ఫిల్మ్ సిటీలో కీలక ఎపిసోడ్‌లను చిత్రీకరిస్తుంది చిత్రయూనిట్. అయితే ఫిల్మ్ సిటీలో జరుగు తున్న ఈ షెడ్యూల్‌లో బాలకృష్ణతో బోయపాటి ఒక మాస్ సాంగ్‌ను తెరకెక్కిస్తున్నట్లు సమాచారం. దాదాపు 600 మంది డ్యాన్సర్ల ఈ సాంగ్‌లో బాలయ్యతో కలిసి డ్యాన్స్ చేయబోతున్నారు. భాను నృత్య దర్శకత్వం వహిస్తున్నారు. థమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాకు 14 రీల్స్ ప్లస్ పతాకంపై రామ్ ఆచంట, గోపి ఆచంట సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఎం.తేజస్విని నందమూరి సమర్పకులు. సం యుక్త కథానాయికగా నటిస్తుండగా.. ఆది పినిశెట్టి కీలక పాత్ర పోషిస్తున్నారు.